

**బ్రహ్మోత్సవాలకు ముక్కోటి దేవతలందరికీ ఆహ్వానం పలికిన శుభవేళ**

-నయనానందకరంగా అగ్నిప్రతిష్ట, ధ్వజారోహణం

-గరుడప్రసాదం స్వీకరించేందుకు అధిక సంఖ్యలో హాజరైన మహిళా భక్తులు

2వ పేజీలో...


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

శనివారం 05, ఏప్రిల్ 2025 16 పేజీలు





# సీఎం పర్యటనను.. విజయవంతం చేయాలి

భద్రాచలం, ప్రభాతవార్త : అయోధ్యలో వెలసిన రాముడు కంటే దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో రాముడు నడయాడిన ప్రాంతం భారతదేశానికి తలమానికమని అటువంటి రాముడి కల్యాణానికి దేశ విదేశాల నుంచి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు ఆదేశించారు. శుక్రవారం భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శ్రీ సీతారామచంద్రస్వామి కల్యాణం, పట్టాభిషేకం మహోత్సవాల నిర్వహణపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు.

16వ పేజీలో...



- నాలుగు హెలిపాడ్‌లు సిద్ధం
- ఎటువంటి లోటుపాట్లు కలుగవద్దు
- భక్తులకు అందుబాటులో తలంబ్రాలు, ప్రసాదం కౌంటర్లు ఉంచాలి
- పకడ్బందీగా తాగునీరు, పారిశుద్ధ్యం, అత్యవసర చికిత్స కేంద్రాల సేవలు
- విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలి
- కల్యాణం, పట్టాభిషేకోత్సవం రోజులలో భద్రాచలం, సారపాక,ఎటపాకలలో మద్యం, మాంసం బంద్
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



2 లో..

# విచారణకు ఆదేశం

అశ్వారావుపేట-ప్రభాతవార్త

అశ్వారావుపేట భూకుంభకోణం పై తహశీల్దార్ వనం.కృష్ణప్రసాద్ విచారణకు ఆదేశించారు. తక్షణం ఈ ప్రాంతంలోని సాగు భూముల్లో ఎంజాయ్‌మెంట్ సర్వే చేయాలని సంబంధిత యంత్రాంగాన్ని సమాయత్తం చేస్తున్నారు. శ్రీరామనవమి విధుల కారణంగా పట్టాభిషేకం ముగిసిన మర్నాడే ఈ వ్యవహారంమీద ప్రత్యేక దృష్టి పెడుతున్నామని ప్రభాతవార్తకు వెల్లడించారు. ఐతే వందలకోట్ల దోపిడీ కావడంతో రాష్ట్ర రెవెన్యూ మంత్రి కార్యాలయం, దీనిపై ఆరాతీసినట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. స్థానిక ప్రముఖులు కొందరితో ఫేషీ పెద్దలు శుక్రవారం ఉదయం సంప్రదింపులు జరిపారట. ఇంత ఖరీదైన ప్రభుత్వ భూములకు ఏవిధంగా గతంలో పట్టాలిచ్చారు ? ఈ తంతు ఎప్పుడు జరిగింది ? వంటి సందేహాలు వ్యక్తం చేస్తూ విస్తుపోయినట్లు తెలిసింది.

- భూకుంభకోణంపై కదులుతున్న యంత్రాంగం
- ఆరాతీసిన రెవెన్యూ మంత్రి కార్యాలయం
- ఎంజాయ్‌మెంట్ సర్వే కు సన్నాహాలు
- ఏ అధికారంతో సాగులో ఉన్నారో తేలుస్తారట
- బౌండ్రీ దాటినా అటవీశాఖ మొద్దునిద్ర
- గోశాల విషయంలో మాత్రం స్పందన

అత్యున్నత స్థాయి అధికారి ద్వారా అవసరమైన యంత్రాంగాన్ని విచారణకు సమకూరుస్తామని కూడా చెప్పినట్లు ఓ కీలక నాయకుడు ఉప్పందించారు. మొత్తానికి భూదోపిడీ హైద్రాబాద్‌నీ తాకింది. జమ్మిగూడెం-వినాయకపురం గ్రామాల మధ్య ప్రాంతంలో ఈ దారుణాలు చోటుచేసుకున్నాయి. ఇంతకుముందే మనం చెప్పుకున్నట్లు., పేద గిరిజనులెవరైనా సాగులో ఉంటే వారివరకూ అది న్యాయమే. ఇందులో ఆక్షేపించడానికో,ఆరోపించడానికో సావకాశం లేదు. అది వారి హక్కనేది నిర్వివాదాంశం.

8వ పేజీలో...



# రైతుల ధాన్యంకు కటింగ్ పెడితే మిల్లర్‌లపై క్రిమినల్ చర్యలు

-అరకేజి తరుగు తీసినా కేసులు పెట్టి మిల్లర్‌లను జైలుకు పంపిస్తాం

-రైతుల విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దు

-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

# భళా ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

**సమయస్ఫూర్తితో వ్యక్తి ప్రాణాలను కాపాడిన ఎమ్మెల్యే**

భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు తన సమయస్ఫూర్తితో పలువురు రాజకీయ నాయకులు, ప్రజలచే భళా అనిపించుకున్నారు. వివరాలలోకి వెళితే ... భద్రా చలం శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ



16వ పేజీలో...

# గత సర్కార్ మాట నీటి మూట...!

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి

జీవో 59 కింద డబ్బు కట్టి రిజిస్ట్రేషన్ చేయించుకోండి మీ ఆస్తులకు సర్వహక్కులు వస్తాయి. డబ్బు కడితే సరైన హక్కు పత్రాలు లేని మీ ఇంటికి మున్సిపల్ పర్మిషన్ తో సహా అన్నీ ఉన్నట్లే. బ్యాంకులు రుణాలు ఇచ్చి తీరుతాయి. నేను లీడ్ బ్యాంక్ మేనేజర్ తో సహా బ్యాంకర్లకు చెప్పాను.. మీరు డబ్బు చెల్లిస్తే జీవో 59 కింద స్వయంగా తాసిల్దార్ రిజిస్టార్కు వచ్చి రిజిస్ట్రేషన్ చేస్తారు... ప్రభుత్వం మీకు గొప్ప అవకాశం ఇచ్చింది వినియోగించుకోండి. లేదా నిర్ణీత గడువులోపు డబ్బు చెల్లించకుంటే మీ ఇండ్లను సీజ్ చేస్తాం... అంటూ నాటి ప్రభుత్వంలోని అధికారుల ఈ హెచ్చరిక లబ్ధిదారుల గుండెల్లో రైళ్ల పరిగెత్తేలా చేసింది... అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి మరి డబ్బు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఆయన జిల్లావ్యాప్తంగా

2లో..

- బ్యాంకు రుణాలు లేవు, మున్సిపల్ పర్మిషన్లు ఇవ్వట్లేదు..
- జీవో 59 లబ్ధిదారుల అవస్థలు వర్ణనాతీతం
- బ్యాంకు లోన్లు వస్తాయని ఇండ్లకు వచ్చి చెప్పిన నాటి కలెక్టర్
- అప్పులు చేసి డబ్బు కట్టిన లబ్ధిదారులు

## విచారణకు ఆదేశం

**(మొదటి పేజీ తరువాయి..)**

ఐతే ఆంధ్రా ప్రాంతం నుంచి సయితం వలసవచ్చిన అపరకోటీశ్వరులు కొందరు ఇక్కడ తిష్ఠవేసినట్లు చెబుతున్నారు. పదుల సంఖ్యలోని భూవిస్తీర్ణాన్ని కవులు పేరుతో చేజిక్కించుకుని పెద్దఎత్తున "కార్పొరేట్ వ్యవసాయం" చేయడం గమనార్హం. కాగా ఇప్పటిదాకా నిజంగానే ఇది రెవెన్యూదేనా అనేది స్పష్టం కాలేదు. అటవీశాఖ వారు చెబుతున్నదాని ప్రకారం మాత్రమే ఈ భావన ఉన్నది. నిజంగా జాయింట్ సర్వే జరిగినప్పుడు మరింత సమాచారం బయటపడుతుంది. ఐతే ఇక్కడొక విషయాన్ని మళ్ళీ ప్రస్తావించాలి. ఇది రెవెన్యూదా ఫారెస్ట్‌దా అనే మీమాంస త్వరలో తేలగిపోతుంది. అది వేరేవిషయం. కానీ కొద్దిపాటి అటవీభూమిని భూస్వాములు కబ్జాచేసి కంచెలు వేశారు. ఫొటోల్లో అది చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. నిలువెత్తు బౌండ్రీ పిల్లర్లు కంటినిండా కనిపిస్తున్నా వాటినీ కలిపేసుకుని దర్జాగా అనుభవిస్తున్నారే., ప్రభాతవార్త ఈవిషయాన్ని బహిర్గతం చేస్తేనే తప్ప ఈ యంత్రాంగానికి చీమయినా కుట్టినట్లు లేదే. వార్త రాగానే ఉరుకులు పరుగులతో క్షేత్రస్థాయి విచారణ జరిపించి కొద్దిమేర అటవీభూమిని ఆక్రమించుకున్నారని, విముక్తిచేయడానికి ఏర్పాట్లు చేశామని ఇప్పుడు చెబుతున్నారు వారు. మరి ఇన్నిరోజులు ఏం చేశారు ? తరచూ కిందిస్థాయి సిబ్బంది ఫీల్డ్ విజిట్స్ చేయరా ? పత్రికల్లో వార్త రాకపోతే అది అలాగే ఉండిపోయేది కదా ? మరి వినాయకపురం చిలకలగండి ముత్యాలమ్మవారి ఆలయం వద్ద గోశాల నిర్మాణానికి నిర్వాహకులు అన్ని ఏర్పాట్లూ చేసుకుంటే., ఇక్కడ మాత్రం అడ్డుపడి అవస్థలు పెట్టిన అటవీశాఖకు ఇంత పెద్దఎత్తున అటవీభూమి కబ్జా అవుతుంటే కనిపించకపోవడం నిజంగా విడ్డూరమే. చూద్దాం ఏం జరుగుతుందో., ఈ నాల్గురోజులూ ప్రభుత్వ యంత్రాంగమంతా దేవుడిపెళ్ళి విధుల్లో బిజీగా ఉంటారు. బండి కదిలేది ఆ తర్వాతే.

## సీతారాముల కల్యాణానికి 197 ప్రత్యేక బస్సులు

### ఖమ్మం నుండి భద్రాచలానికి 135 బస్సులు

### ఈనెల 6 నుండి రెండు రోజులపాటు ప్రత్యేక బస్సులు

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి**



దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి, సీతారాముల కళ్యాణ మహోత్సవానికి దేశ నలుమూలల నుండి భారీ ఎత్తున భక్తులు రానుండడంతో వారి సౌకర్యార్థం 197 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు ఉమ్మడి ఖమ్మం ఆర్టీసీ రీజనల్ మేనేజర్ సరి రామ్ తెలిపారు. భద్రాచలం నుండి హైదరాబాదుకు ప్రతిరోజు నడిపే సర్వీసులకు అదనంగా 70 సర్వీసులు నడపనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ఖమ్మం నుంచి హైదరాబాద్ వెళ్లేందుకు ప్రతిరోజు నడిపించే 100 సర్వీసులకు అదనంగా 35 సర్వీసులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు ఖమ్మం నుండి హైదరాబాద్కు ప్రతి 10 నిమిషాలకు ఒక బస్సు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదేవిధంగా ఆన్లైన్ ద్వారా హైదరాబాద్ టు భద్రాచలం బస్సు సీట్లను రిజర్వేషన్ చేయించుకునే సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. సాధారణ ప్రయాణికుల కోసం కూడా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. భద్రాచలం నుండి మణుగూరు కు ప్రతిరోజు నడిపే బస్సులకు అదనంగా 10 బస్ సర్వీసులు నడుపుతున్నట్లు అదేవిధంగా సత్తుపల్లి నుంచి నుంచి 17 బస్సులు ప్రత్యేక సర్వీసులు నడుస్తాయని తెలిపారు. భద్రాచలం నుండి పర్ణశాలకు ప్రత్యేకంగా 30 బస్సులు ఏర్పాటు చేశామని అదేవిధంగా గుంటూరు విజయవాడ కాకినాడ రాజమండ్రి అటు నుంచి వచ్చే భక్తుల కోసం కాలేజీ గ్రౌండ్ వరకు ప్రత్యేకంగా రెండు బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఆయా ప్రయాణికులు ప్రయాణించేందుకు కాలేజ్ గ్రౌండ్ నుంచి బస్సులు ఉంటాయి కాబట్టి వారిని అక్కడికి చేర్చేందుకు బస్సులు ఏర్పాటు చేశామన్నారు మొత్తం మీద అత్యంత వైభవంగా జరిగే సీతారాముల కళ్యాణ మహోత్సవానికి వచ్చే భక్తులు ప్రయాణం విషయంలో ఎటువంటి ఇబ్బంది జరగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.

## బ్రహ్మోత్సవాలకు ముక్కోటి దేవతలందరికి ఆహ్వానం పలికిన శుభవేళ

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో మార్చి 30వ తేదీ నుంచి ప్రారంభమైన వసంతపక్ష ప్రయుక్త శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ తరుణంలో శుక్రవారం దేవస్థానంలోని అర్చకస్వాములు ధ్వజారోహణం క్రతువును నిర్వహించి ముక్కోటి దేవతలందరూ బ్రహ్మోత్సవాలకు రావాల్సిన గరుడమూర్తి ద్వారా ఆహ్వానం పలికారు. క్రతువులో భాగంగా శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను ఉదయం దేవస్థానం ఆవరణలోని బేడా మండపానికి భక్తుల జయ జయ ధ్వానాలు, మంగళవాయిద్యాల నడుమ తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. ముందుగా అగ్నిమదనం, అగ్నిప్రతిష్టాపన, మండలారాధన, మూర్తికుంభస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ధ్వజారోహణం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ క్రతువులో భాగంగా ఉత్సవమూర్తులను, యాగశాల నుంచి గరుడపటాన్ని ధ్వజస్తంభం వద్దకు తీసుకుని విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, గరుడ అష్టోత్తరం, గరుడ మండలాష్టకాలు నిర్వహించి గరుడ ప్రసాదాన్ని



(ముద్గాన్నం) స్వామి వారి మూలవరులకు నివేదించి, అనంతరం గరుడ స్వామికి ఆరగింపు చేశారు. సామూహిక దీక్షాపరులైన వేదపారాయణదారులచే చతుర్వేద పారాయణములు, పురాణ, ఇతిహాస, ప్రబంధ, మూలమంత్ర, మూర్తి మంత్ర, జపములను జపించారు. అనంతరం ఈ ముద్గాన్నాన్ని సంతానం లేని మహిళ భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు. గరుధ పటాన్ని ధ్వజారోహణ చేశారు. సంతానం లేని భక్తురాళ్లు ఈ ప్రసాదాన్ని స్వీకరించుట వలన సంతానప్రాప్తి కలుగుతుందని ప్రగాఢ విశ్వాసం. ఈ క్రతువును తిలకించిన భక్తులకు పాప విమోచనం కలిగి మనోభీష్ట సిద్ది కలుగునని ఆగమ శాస్త్రం సూచిస్తుందని వేదపండితుల ఉవాచ.

అదేవిధంగా సాయంకాలం భేరీపూజ, దేవతాహ్వానం, బలిహరణ వంటి క్రతువులను వైభవంగా నిర్వహించారు. సకల దేవతలను, నదులను, వృక్షాలను కలశంలోకి ఆవాహనం చేసి బ్రహ్మోత్సవాలు ముగిసేంతవరకు ఈ కలశంలో ఉండి ఉత్సవాలను దిగ్విజయం చేయాలని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారికి బంగారుహనుమద్‌వాహన సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు మాట్లాడుతూ ... భగవత్ భక్తులలో దాస్యభక్తికి నిదర్శనం హనుమంతుడు. వినయం, విజ్ఞత, సంస్కారం, వాగ్ధాటి, ప్రభుభక్తి సేవాపరత్వం, మంత్రిత్వం, దౌత్యము మొదలగు సర్వోత్తమ గుణములు కలిగిన వాడు హనుమంతుడు. శ్రీరాముని కళ్యాణ గుణములను కీర్తించి తాదాత్మ్యమును పొంది సకల లోకాలకు హనుమంతుడు గుణాతీతుడు అయ్యాడు. ఎన్నో విశిష్టతలు కలిగిన హనుమద్వాహన సేవలో శ్రీస్వామి వారిని దర్శించిన సకల దుఃఖములు తొలగి భక్తాభీష్ట సిద్ది కలుగునని పురాణోక్తి అని వెల్లడించారు. తిరువీధి సేవలో పాల్గొన్న భక్తులకు విశేష ప్రసాద నివేదన చేశారు. ఈ కార్యక్రమాల్లో శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ జీయర్‌స్వామి, దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, దేవస్థాన అధికారులు, వైదికబృందం, తదితరులు పాల్గొన్నారు.

## గత సర్కార్ మాట నీటి మూట...!

**(మొదటి పేజీ తరువాయి..)**

ఇదే సలహా, ఇదే హెచ్చరిక చేశారు. జీవో 59 లబ్ధిదారుల అవస్థలపై ప్రభాతవార్త అందిస్తున్న ప్రత్యేక కథనం..

2014 జూన్ రెండవ తేదీ నుండి 2020 వరకు మున్సిపల్ పన్ను చెల్లించిన బిల్లు ఆధారంగా ఎటువంటి వివాదం లేని ఆక్రమిత స్థలాల్లో ఉన్న ఇండ్లను జీవో 59 ద్వారా గత ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేసింది. జీవో 58 ద్వారా 100 గజాల లోపు స్థలాలు లో ఇండ్లు ఉన్నవారికి ఉచితంగా కేసీఆర్ బొమ్మతో పట్టా ఇచ్చారు. జీవో 58 కింద 32503 దరఖాస్తులను ఆమోదించగా, జీవో 59 కింద 2, 559 దరఖాస్తులు ఆమోదించి వివిధ స్లాబుల ప్రకారం మార్కెట్ వ్యాల్యూలో 25!! నుంచి 100 శాతం వరకు డబ్బు కట్టించుకొని తాసిల్దార్లు రిజిస్ట్రేషన్ చేశారు.లబ్ధిదారుల రిజిస్ట్రేషన్ల వివరాలు ఆన్లైన్లో ఉంచారు. దీంతో లబ్ధిదారులు కలెక్టర్ తమ ఇంటికి వచ్చి చెప్పినట్లే తమ ఆస్తులకు సర్వహక్కులు లభించాయని సంతోషపడ్డారు.

**రుణాలు రావన్న బ్యాంకులు....**

స్వయంగా జిల్లా కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ఇంటికి వచ్చి డబ్బు కట్టి రిజిస్ట్రేషన్ చేయించండి మీకు సర్వహక్కులు వస్తాయి లోన్లు, మున్సిపల్ పర్మిషన్ అన్ని వస్తాయి అన్నారు. కానీ ఆ డాక్యుమెంట్ పట్టుకొని బ్యాంకుకు వెళితే మున్సిపల్ పర్మిషన్ లేకుండా రుణం ఇవ్వడం కుదరదని తేల్చి చెప్పారు. కలెక్టరు లోన్ వస్తుందని గట్టిగా చెప్పారని బ్యాంకు వారితో వాదనకు దిగితే మున్సిపల్ పర్మిషన్ లేకుండా ఇంటి వాల్యుయేషన్ వేయటం కుదరదని తేల్చి చెప్పారు. దీంతో నిర్మిత గడువులో రిజిస్ట్రేషన్ కోసం డబ్బు చెల్లించేందుకు ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దగ్గర అధిక వడ్డీకి డబ్బు తెచ్చిన లబ్ధిదారులు ఉక్కిరిబిక్కిరి కావాల్సి వచ్చింది. బ్యాంకు రుణం తీసుకొని అధిక వడ్డీ ప్రైవేట్ అప్పు తీర్చుకోవచ్చని లబ్ధిదారుడు చేసిన ఆలోచన నెరవేరలేదు. ఫలితంగా వడ్డీలకు వడ్డీలు కట్టలేక నానా అవస్థలు పడుతున్నారు. బ్యాంకు వారు అడిగినట్టు ఇదే డాక్యుమెంట్తో మున్సిపాలిటీకి వెళితే బ్యాంకు రుణానికి ఉపయోగపడే ఎటువంటి కాగితం కూడా ఇవ్వలేమని చెప్పారు. ఇదిలా ఉంటే జీవో 59 ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకుంటే మున్సిపల్ పర్మిషన్ కూడా ఉన్నట్లేనని జిల్లా కలెక్టర్ తో సహా అప్పటి మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభి కూడా లబ్ధిదారులకు స్వయంగా చెప్పారు. ఆ డాక్యుమెంట్ తీసుకొని కార్పొరేషన్ కు వెళ్లి అప్లై వేసుకునేందుకు పరిమిషన్ ఇవ్వమని అడిగితే అది కూడా ఇచ్చే అవకాశం లేదని మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. మరి ఆ జీవో కింద రిజిస్ట్రేషన్ అయితే సర్వహక్కులు ఉన్నట్లేనని చెప్పిన మాటకు విలువ ఏంటని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు.....

**నాటి కలెక్టర్ చెప్పిన మాటలు నిజం కాదా....!**

అప్పటి ఆర్డిఓ రవీంద్రనాథ్, ఖమ్మం అర్బన్ తాసిల్దారు శైలజ, మున్సిపల్ కార్పొరేషన్ కమిష నర్ ఆదర్శ సురభి తో కలిసి నాటి కలెక్టర్ వి పి గౌతం లబ్ధిదారులకు నిజం చెప్పలేదా.., ఆచరణలో సాధ్యం కానీ విషయాలను రాజకీయ నాయకుడిలా ఉన్నతాధికారులు ఎలా చెబుతారని లబ్ధిదారులు ప్రశ్నిస్తున్నారు. కచ్చితంగా నాటి కలెక్టర్ చెప్పినట్లు జీవో 59 రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు ఆధారంగా బ్యాంకులు రుణాలు ఇచ్చే అవకాశం మున్సిపాలిటీ పర్మిషన్ ఇచ్చే అవకాశాలు కూడా ఉండే ఉంటాయని, కానీ బ్యాంకర్లు మున్సిపల్ అధికారులు నిబంధనల పేరుతో లబ్ధిదారులు ఇబ్బందులు పాలు చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.

**కలెక్టర్ వి పి గౌతం మాట విని తీవ్రంగా నష్టపోయా... దయానంద్ వికలాంగుల కాలనీ ఖమ్మం**



తాను గత కలెక్టర్ వి పి గౌతం మాటలు విని తీవ్రంగా నష్టపోయానని ఆయన ఆర్డిఓ బృందంతో తన ఇంటికి వచ్చి ఫలానా తారీకు నాటికి 59 జీవో కింద మొత్తం డబ్బు చెల్లించాలని లేకుంటే ఇల్లు సీజ్ చేస్తానని చెప్పడంతో తమ కుటుంబ సభ్యులంతా హడలిపోయామన్నారు. ఆ రాత్రి తన భార్య బిడ్డలు భోజనం కూడా చేయలేదని పేర్కొన్నాడు. కలెక్టర్ హెచ్చరికతో అధిక వడ్డీకి డబ్బులు తెచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకున్నానని చెప్పాడు. కలెక్టర్ చెప్పినట్టు బ్యాంకు లోన్ కోసం వెళితే మున్సిపల్ పర్మిషన్ అడిగారని, అక్కడకు వెళితే లోనుకు ఆధారంగా ఎటువంటి కాగితం ఇవ్వలేమని చెప్పారు అన్నారు. కనీసం అప్ స్టైర్ వేసుకునేందుకు పరిమిషన్ ఇమ్మంటే అది కూడా కుదరదు అంటున్నారని దయానంద్ తెలిపాడు. ప్రైవేటు వడ్డీలు కట్టలేక అవస్థలు పడుతున్నామన్నారు. ఇప్పటి కలెక్టర్ తమ మొరాలకించి లోన్లు ఇప్పించాలని కోరాడు.

**ప్రస్తుత కలెక్టర్ మాకు న్యాయం చేయాలి... నరసింహారావు ఖమ్మం**



జీవో 59 ప్రకారం రిజిస్ట్రేషన్లు చేయించు కున్న మాకు ప్రస్తుత కలెక్టర్ అయినా న్యాయం చేయాలని కోరుకుంటున్నాము. గత ప్రభుత్వం మంచి అవకాశం ఇచ్చినప్పటికీ నాటి కలెక్టర్ చెప్పిన ప్రయోజనాలు ఏవి మాకు వన కొరడం లేదు. సర్వహక్కులు సంక్రమించాయని చెబుతున్నప్పటికీ మున్సిపల్ అధికారులు పై స్టేట్ వేసుకునేందుకు పర్మిషన్ ఇవ్వడం లేదు. లోన్ కోసం వెళితే బ్యాంకులు మున్సిపల్ పర్మిషన్ అడుగుతున్నారు. మున్సిపల్ పర్మిషన్ లేకుండా ఇండ్లు కట్టుకున్న అందుకే జీవో 59 ప్రకారం మళ్లీ డబ్బు పెట్టి ప్రభుత్వం నుంచి కొనుక్కున్నాము. బ్యాంకులను మున్సిపల్ అధికారులను సమావేశపరిచి జీవో 59 ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకున్న మాకు న్యాయం చేయాలి అని నరసింహారావు అనే లబ్ధిదారు పేర్కొన్నాడు.

## పామును పట్టుకున్న ప్రాణధార సంతోష్

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 4 – ప్రభాతవార్త:



కొత్తగూడెం తహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు ఓ పాము ఎలుకను వేటాడుతూ కనిపించి కలకలం సృష్టించింది. అది చూసిన తహసిల్దార్ కార్యాలయ అధికారులు, సిబ్బంది వెంటనే కొత్తగూడెం మున్సిపాలిటీకి చెందిన స్నేక్ రెస్క్యూ సంతోష్‌కి చెప్పడంతో వెంటనే అక్కడికి చేరుకొని చాకచక్యంగా పట్టుకుని, పాము గురించి వారి సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం పామును అడవిలో వదలనున్నట్లు సంతోష్ తెలిపారు.



## టియుసిఐ మహాసభలను జయప్రదం చేయాలి

దమ్మపేట, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:



నారాయణపేట్‌లో నేడు జరిగే తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని ఎఐపికెఎంఎస్ జిల్లా కార్యదర్శి అమర్లపూడి రాము, పివైఎల్ డివిజన్ నాయకులు సున్నం జగన్‌లు పిలుపునిచ్చారు. ఈ మేరకు జమేదారుబంజరలో పోస్టర్‌లను ఆవిష్కరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టియుసిఐ పంచాయతీ కార్మికులకు అండగా నిలిచి వాళ్ల ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. డిమాండ్‌ల సాధనకై నిర్వహించతలపెట్టిన రాష్ట్ర మహాసభలలో భవిష్యత్ కార్తవ్యాలను రూపొందించబోతుందని అన్నారు. కార్మికవర్గంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మూకుమ్మడిగా దాడి చేస్తున్న కాలంలో జరుగు ఈ మహాసభలకు కార్మికులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వర్కర్స్ కారం పాపారావు, పూనెం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాళికాంబ సప్తశతి పద్య గళార్చన

అశ్వారావుపేట టౌన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:

మండల కేంద్రం అశ్వారావుపేటలోని శ్రీ గౌతమి స్కూల్‌లో శుక్రవారం కాళికాంబ సప్తశతి పద్య గళార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ చలపతిరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 701 పద్యాలను 100 నిమిషాలలో విద్యార్థులు ఆలపించి అలరించారు. ఈ సందర్భంగా సాహితీవేత్త డాక్టర్ సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు మాట్లాడుతూ మనిషి జీవన విధానం, తల్లిదండ్రుల పట్ల, గురువుల పట్ల చూపించాల్సిన గౌరవాన్ని, సమాజం పట్ల అనుసరించాల్సిన బాధ్యతల గురించి వీరబ్రహ్మేంద్రస్వామి తేలికగా అర్థమయ్యేరీతిలో కాళికాంబసప్తశతిలో వివరించారని అన్నారు. వాటిని అనుసరిస్తే మనిషి ఉన్నతునిగా కీర్తిని పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మి, భాషోపాధ్యాయురాలు విజయలక్ష్మి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మడుపల్లిలో అర్ధరాత్రి దొంగల హల్‌చల్

- రెండు వైన్‌షాపుల్లో నగదు చోరీ
- ఫెర్టిలైజర్ గోదాములో చోరీకి యత్నం

మధిరరూరల్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:



మధిర మునిసిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామంలో గురువారం రాత్రి దొంగలు హల్‌చల్ చేశారు. గ్రామం చివర్లో ఉన్న రెండు వైన్‌షాపుల్లో దొంగలు నగదు చోరీ చేయడంతోపాటు ఆసమీపంలో ఉన్న ఫెర్టిలైజర్ గోదాములో చోరీకి యత్నించారు. గ్రామంలోని లక్ష్మీశ్రీనివాస వైన్స్, మురళీకృష్ణ వైన్స్‌ల్లో గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత దొంగలు ఆషాపుల పైభాగంలోని రేకులను తొలగించి లోపలకు ప్రవేశించారు. లక్ష్మీ శ్రీనివాస వైన్స్‌లో రూ.25వేల నగదు, మురళీకృష్ణ వైన్స్‌లో రూ.60వేల నగదును ఎత్తుకెళ్లారు. దొంగలు లోపలకు ప్రవేశించింది ఆషాపుల్లోని సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయి. అలాగే వైన్‌షాపుల సమీపంలోని పెర్టిలైజర్ గోదాములో చోరీకి ప్రయత్నించారు. ఈమేరకు శుక్రవారం మధిర టౌన్ పోలీసులు సంఘటనాస్థలాలను పరిశీలించారు. గ్రామంలో రెండుచోట్ల దొంగతనాలు జరగడంతో గ్రామస్థులు భయాందోళనలకు గురవుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి..

- మరొకరికి తీవ్రంగా గాయాలు



నేలకొండపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్తః

పైనంపల్లి గ్రామ సమీపం లోని టోల్‌గేట్ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మకు చెందిన ఓ బ్యాంక్ ఉద్యోగి మృతి చెందగా, మరొకరికి తీవ్రంగా గాయాలైనట్లు తెల్సింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రోడ్డు పై వెళ్తున్న రెండు ద్విచక్ర వాహనాలు బలంగా డీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెల్సింది. ఈ ప్రమాదంలో బ్యాంక్ ఉద్యోగి ఒకరు మృతి చెందగా, మరొకరికి తీవ్రంగా గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన సదరు వ్యక్తిని వైద్యం నిమిత్తం నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్‌కు వైద్యం నిమిత్తం తరలించారు. ఆతర్వాత మెరుగైన వైద్యం కోసం గాయపడిన వ్యక్తిని అంబులెన్స్ వాహనంలో ఖమ్మం ప్రభుత్వ హస్పిటల్‌కు తరలించారు. ఈ ప్రమాద సంఘటన విషయాన్ని స్థానికులు నేలకొండపల్లి పోలీసులకు సమాచారం అందించారు.

## నేరాలు-దారుణాలు



## రైలు నుండి జారిపడి వ్యక్తి మృతి

మధిర ఏప్రిల్ 4 ప్రభాతవార్త :



మధిర రైల్వే జీఆర్పి పోలీస్ స్టేషన్ పరిధిలోని మధిర తొండల గోపురం రైల్వే స్టేషన్. ల నడుమ గుర్తుతెలియని రైలు నుండి జారిపడి ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం జరిగింది. జీఆర్పి హెడ్ కానిస్టేబుల్ ఎస్. వేణుగోపాల్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు మృతుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా గురజాల కు చెందిన గడ్డం మహేశ్వరరావు (45) గా గుర్తించినట్లు తెలిపారు. సమాచారం తెలుసుకుని సంఘటన స్థలానికి వెళ్లి పంచనామా నిర్వహించి మృతదేహాన్ని మదిర ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామనిఆయన తెలిపారు.

## ఆశ్రమ పాఠశాలను గాలికివదిలేసిన హెచ్ఎం, సిబ్బంది



అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:

మండలంలోని సున్నంబట్టి ఆశ్రమ పాఠశాల ప్రాంతంలో ఉన్న పివి ప్రాజెక్ట్ ఆశ్రమ పాఠశాలను ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామ్ చరణ్, బోడెబోయిన సాయిలు శుక్రవారం సందర్శించారు. ఈ నేపథ్యంలో ఆశ్రమ పాఠశాలలో మూలుగుతున్న సమస్యలను వెలికితీసి మాట్లాడుతూ స్థానిక హెచ్ఎం, టీచర్‌లు, వర్కర్‌లు, వాచ్‌మెన్ ఎవరూ లేకుండా విద్యార్థులను పట్టించుకోకుండా భోజనం మెనూ ప్రకారం లేకుండా నామత్రంగా పెట్టి ఆడుకోమని వదిలేస్తున్నారని అన్నారు. పిల్లలకు అందిస్తున్న ఆహారం మెనూ ప్రకారం అందించం లేదన్నారు. విద్యార్థుల వాష్‌రూమ్స్ కూడా వాడటానికి అనుగుణంగా లేవన్నారు. టాయిలెట్ వాష్‌రూమ్‌లకు వెళ్ళాలంటే డబ్బా పట్టుకొని పిల్లలు వెనుక నుండి ఆశ్రమ పాఠశాల గోడ దూకి వెళ్తున్నారని అన్నారు. ఉపాధ్యాయులు, సిబ్బంది ఎవరూ అందుబాటులో ఉండటం లేదన్నారు. కనీసం వాచ్‌మెన్ కూడా లేరని అన్నారు. దీంతో పిల్లలు బయట తిరుగుతూ గొడవలు పడుతున్నారని అన్నారు. కావున హెచ్ఎం, నిర్వహణ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

**రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ పోయినవి**

నేను అనగా గోవిందు శ్రీనివాసరావు, తండ్రి : వెంకట్రామయ్య తల్లాడ ముండలం అన్నారుగుడెం నివాసిని. నాకు సంభందించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ 1904/2012, 266/2008,మరియు 1078/2008 కి చెందిన మూడు డాక్యుమెంట్స్, ఖమ్మం నుండి తల్లడ బైక్‌పై వస్తుండగా పోయినవి. దొరికిన వారికి బహుమానం కూడ ఇవ్వబడును.

**ఇట్లు**
**గోవిందు శ్రీనివాసరావు, తండ్రి : వెంకట్రామయ్య**
**అన్నారుగూడెం గ్రామం, తల్లాడ మండలం,**
**సెల్ : 9640538160**

# అక్రమ కేసులను ఎత్తివేయాలి

**-బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి**

*భద్రాచలంటౌన్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని బీజేపీ రాష్ట్ర నేత కుంజా ధర్మా ఇంటి వద్ద శుక్రవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ .. వెంకటాపురం బీజేపీ మండల అధ్యక్షులు రాజశేఖర్ పై నాటకీయంగా జరిగిన కుట్ర పరిణామాలు జరిగాయని, కేసు నమోదు సంఘటనలను తీవ్రంగా ఖండిస్తున్నారని అన్నారు. కుంజా ధర్మా మాట్లాడుతూ.. ఈ నెల 30న వెంకటాపురం మండలం, చిరుతపల్లి గ్రామంలో రైతుల ఆత్మహత్యలతో మొదలయిన, నకిలీ విత్తనాలకు వ్యతిరేఖంగా జరుగుతున్న పోరాటాన్ని ప్రక్కదారి పట్టించేలా, ఆ పోరాటాన్ని ముందుండి నడిపిస్తున్న బీజేపీ నాయకుని మీద కాంగ్రెస్ నాయకుల అండతో, పోలీసులు కనీస విచారణ జరపకుండా, అక్రమంగా ఫోక్సో చట్టం కేసు నమోదు చేసి పోరాటాన్ని అణగ తొక్కే ప్రయత్నాలను చేస్తారని ఆరోపించారు. ఈ ఘటనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. ఆదివాసీ రైతుల ఆత్మహత్యల సంఘటనపై విచారణకు జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ విచ్చేస్తున్న సందర్భంగా ముందే సదరు నాయకులు పోరాటాన్ని నీరు కార్చి, నకిలీ విత్తనాలను అమ్మే వ్యాపారులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కావునా జరిగిన సంఘటనపై పోలీసులు, ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి, రాజశేఖర్ పై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని, రైతులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, నాసిరకం విత్తనాలను అమ్మే వ్యాపారులపై, కంపెనీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బాలు నాయక్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి భూక్యా రవి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెర్వు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ మరియు బీజేపీ నాయకులు కన్నెధార వరప్రసాద్, ములిశెట్టి రామ్మోహన్ రావు, చెల్లుబోయిన వెంకన్న, అల్లాడి వెంకటేశ్వర్లు, పిసి కేశవ్, శ్రీనివాస్ గౌడ్, కె. ముక్తేశ్వరరావు, నిఖిల్, కె శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణానికి అంకురార్పణ

**-పసుపు కొట్టే కార్యక్రమానికి తరలివచ్చిన మహిళలు**

*బూర్గంపహాడ్ ,ఏప్రిల్ 5,ప్రభాతవార్త:*



బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆలయంలో రేపు జరగనున్న కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అంకురార్పణ పసుపు కొట్టే కార్యక్రమం ప్రారంభమైంది. తెల్లవారుజామున 4 గంటలకు సుప్రభాత సేవ, మహాభిషేకం అలంకరణ , అర్చన బాలబోగ నివేదన తీర్థ ప్రసాదములు భక్తులకు అందజేశారు .అత్యంత భక్తిశ్రద్ధలతో గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంకురార్పణ పసుపు కొట్టే కార్యక్రమం ప్రారంభించారు. సాయంత్రం ఏడు గంటల నుంచి శాంతి హోమం , మహా సుదర్శన హోమం ఆలయ ప్రధాన అర్చకులు మురళీకృష్ణమాచార్యులు , వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఆలయం పరిసరాలు రామనామ స్మరణ తో మారు మోగింది. రాత్రి 9 గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు . ఈసారి స్వామివారి కళ్యాణానికి ఆలయం ఆవరణ నాలుగు కూడలి నందు విద్యుత్ అలంకరణ ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి .ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు గ్రామస్తులు , భక్తులు ,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా దాసరి సాంబ పుట్టినరోజు వేడుకలు

*బూర్గం పహాడ్ ఏప్రిల్5, ప్రభాతవార్త:*

బీసీ సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి సాంబ పుట్టినరోజు సందర్భంగా సారపాక వాసవి క్లబ్ లో నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. దాసరి సాంబను శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి కేక్ తినిపించారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, పిసిసి సభ్యులు చక్రవర్తి, మైనార్టీ సెల్ జిల్లా కన్వీనర్ మహమ్మద్ ఖాన్, లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, నియోజకవర్గ నాయకులు భజన ప్రసాద్, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, బీసీ సంఘం నాయకులు చిప్ప రాజు, పార్టీ బూర్గం పహాడ్ టౌన్ అధ్యక్షుడు మంద నాగరాజు, మాజీ మండల అధ్యక్షులు పూలపల్లి సుధాకర్ రెడ్డి, రహీం ఖాన్. తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీనగరం పాఠశాల అభివృద్ధికి గ్రామ ప్రజల సహకారం మరువలేనిది

**-ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని లక్ష్మీనగరంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో రావు సాహెబ్ శ్రీ కోట్ల సన్యాసయ్య నాయుడు, చంద్రమ్మల కుమారుడు కోట్ల గోపాలకృష్ణ జ్ఞాపకార్థం వారి కుమారుడు కోట్ల వెంకట శ్రీరామారావు (బుజ్జి బాబు )నిర్మించిన సరస్వతి దేవి విగ్రహ ఆవిష్కరణకు భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావు మాట్లాడుతూ కోట్ల బుజ్జి బాబు సేవలు ఈ పాఠశాల అభివృద్ధికి ఉపయోగపడాలని ఆకాంక్షించారు. అలాగే పాఠశాలకు కొత్త భవనాలు మంజూరయ్యే విధంగా కృషి చేస్తానని, పాఠశాల అభివృద్ధికి గ్రామ పెద్దలు, యువత ఇలాగే సహకరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్, ఎంపీడీవో బద్ది రామకృష్ణ, ఎస్సై వెంకటప్పయ్య, పాఠశాల ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, హైమావతి విద్యార్థులు, గ్రామ పెద్దలు, రాజకీయ నాయకులు, పాత్రికేయులు, యువత పాల్గొన్నారు.



## తేనీటి విందుకు హాజరైన పాయం

*బూర్గంపహాడ్, ఏప్రిల్ 5 , ప్రభాతవార్త:*

బూర్గం పహాడ్ మండల పరిధిలోని నాగినేని రెడ్డిపాలెం గ్రామంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దునుకు రాము ఆహ్వాన మేరకు తన స్వగృహం తేనేటి విందుకు హాజరయ్యారు. కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, నాయకులు వెంకటేశ్వర రెడ్డి, నియోజకవర్గ నాయకులు ఎడమ కంటి సుధాకర్ రెడ్డి , కాటం వెంకట్రామిరెడ్డి, హరీష్, తదితరులు పాల్గొన్నారు.






## పర్ణశాలలో వైభవంగా ధ్వజారోహణం కార్యక్రమం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు అనుబంధ ఆలయమైన దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాలలో గల దేవాలయంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవములో భాగంగా శుక్రవారం ధ్వజారోహణ కార్యక్రమాన్ని అర్చకస్వాములు ఘనంగా నిర్వహించారు. ముందుగా విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం, అగ్ని ప్రతిష్ఠాపనం, చతు: స్థానార్చన, నిత్యా పూర్ణాహుతి కార్యక్రమాలను ఎంతో వైభవంగా సాంప్రదాయానుసారంగా జరిపారు. అనంతరం సంతానం లేని వారికి గరుడ ప్రసాదమును అందజేశారు. అలాగే స్వామివారికి బలిహరణ సమయంలో అవసరమైన బలిపీఠాల ప్రతిష్ఠ, పున: నిర్మాణం చేపట్టి, ఆంజనేయ స్వామివారి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలను సైతం నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం భేరి పూజ, నిత్యా హోమం జరిపి స్వామివారిని తిరువీధి సేవగా వేంచేపు చేశారు. అనంతరం భక్తులకు ప్రత్యేక ప్రసాదాన్ని నివేదన చేశారు.



## గత సంప్రదాయాన్ని కొనసాగిస్తూ విలేకరుల పాసులు జారీ చేస్తాం

**-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



భద్రాచలం జరిగే సీతారాముల కళ్యాణం, పట్టాభి షేకం కు హాజరయ్యే విలేకరులకు జిల్లా యంత్రాంగం పాసులు జారీ చేస్తుందని, దీనిపై ఎటువంటి భయాందోళన చెందాల్సిన పనిలేదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఎంతోకాలంగా విలేకరులు రాముడి సేవలో ఉంటూ భద్రాద్రి అభివృద్ధికి కృషి చేస్తున్నారని వారికి గతంలో ఏ విధంగా శ్రీరామనవమి పాసులు జారీ చేశారో అదే విధంగా ఈ ఏడాది కూడా సమాచార శాఖ ద్వారా విలేకరులకు పాసులు పంపిణీ చేస్తారని, ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ను ఆదేశించినట్లు కూడా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శ్రీరామనవమి ఉత్సవానికి విలేకరులకు పాసులు పంపిణీ చేస్తామని మంత్రి తుమ్మల తెలియజేయడంతో భద్రాచలంలోని విలేకరులు విలేకరుల సంఘాలు మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నిత్యాన్నదానం నిమిత్తం విరాళం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి శుక్రవారం భద్రాచలం పట్టణానికి మల్లెల వెంకట శ్రీనివాస్, పార్వతి దంపతులు రూ. 1,01,116ల విరాళాన్ని సమర్పించారు. శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ విరాళాన్నిదేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. వేదపండితులు దేవస్థాన ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేశారు.

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని అందరూ సద్వినియోగపరచుకోవాలి...

## - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం, ఏప్రిల్ 4 – ప్రభాతవార్త:

జిల్లాలోని బీసీ, ఎంబీసీ, బీసీ ఫెడరేషన్ (ఈ బి సి, ఈ డబ్ల్యూ ఎస్) నిరుద్యోగులైన యువతీ, యువకులు రాజీవ్ యువ వికాసం పథకానికి వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకమునకు బీసీ, ఎంబీసీ(సంచార జాతుల వారు) బీసీ, ఫెడరేషన్ (రజక, నాయి బ్రాహ్మణ, వడ్డెర, బట్రాజు, కృష్ణ బలిజ/పూసల సగర/ఉప్పర, వాల్మీకి/బోయ, కుమ్మరి/శాలివాహన, విశ్వబ్రాహ్మణ, మేదర, కల్లుగీత కార్మికులు, గంగపుత్ర, పెరిక, పద్మశాలి, మేర, ముదిరాజ్, మున్నూరుకాపు, యాదవ మరియు లింగాయత్) కులాలకు చెందిన వారు అర్హులని, రాజీవ్ యువ వికాసం ద్వారా యువతీ, యువకులు ఆర్థిక అభివృద్ధి మరియు స్వయం ఉపాధిని పెంపొందించుకునే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని అందుకు ఈ కులాల వారు వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఈ



పథకమునకు దరఖాస్తులు చేసుకొని అభ్యర్థుల వయస్సు 21 సంవత్సరంల నుండి 55 సంవత్సరంల వరకు (వ్యవసాయ సంబంధ వృత్తులకు 60 సంవత్సరములు) జులై 1 నుండి, 2025 నాటి వరకు) నిండి ఉండాలని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తీసుకున్న కుల ధ్రువీకరణ పత్రము, ఆదాయ ధ్రువీకరణ పత్రము (గ్రామీణ ప్రాంతం వారికి రూ.1,50,000లు, మరియు పట్టణ ప్రాంతం వారికి రూ.2,00,000 ఉండాలని, ఒక కుటుంబంలో ఒకరు మాత్రమే అర్హులని, దివ్యాంగులకు సదరం ధ్రువీకరణ పత్రము జత పరచాలని, వ్యవసాయ ఆధారిత వృత్తులకు పట్టేదారు పాసుపుస్తకం జత చేయాలని, ట్రాన్స్పోర్ట్ సెక్టార్ (ఆటో, అప్పి ఆటో) వారు పర్మినెంట్ లైసెన్స్ జతపరచాలని, అలాగే దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డు, కులం మరియు ఆదాయ ధృవీకరణ పత్రములు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, పాన్ కార్డు జత చేసి ఈ నెల 14 వ తారీఖు వరకు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తులుకొని, గ్రామీణ ప్రాంతం వారైతే మండల ప్రజాపరిషత్ అభివృద్ధి కార్యాలయంలోనూ, పట్టణ ప్రాంతం వారు అయితే మున్సిపాలిటీ కార్యాలయంలోనూ దరఖాస్తులను సమర్పించాలని అన్నారు. ఈ పథకాల కింద సబ్సిడీ యూనిట్ విలువ 50 వేల యూనిట్కు 100 సబ్సిడీ ఉంటుందని, 50,001 నుండి లక్ష రూపాయల యూనిట్కు 90 శాతం సబ్సిడీ, 10 బ్యాంకు రుణము, 1,00,001 నుండి 2 లక్షల యూనిట్కు 80 సబ్సిడీ 20 బ్యాంకు రుణం,2,00,001 నుండి నాలుగు లక్షల యూనిట్కు 70 శాతం సబ్సిడీ 30 శాతం బ్యాంకు రుణం లభిస్తుందని, మైనర్ ఇరిగేషన్ యూనిట్కు 100 శాతం సబ్సిడీ ఉంటుందని ఆయన అన్నారు. ఈ సదవకాశాన్ని నిరుద్యోగ వెనుకబడిన తరగతుల యువతీ, యువకులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# దంచికొట్టిన వాన...

## - లోతట్టు ప్రాంతాలు జలమయం

## - ఇబ్బందులు పడ్డ వాహనదారులు, ప్రజలు

కొత్తగూడెం, ఏప్రిల్ 4 – ప్రభాతవార్త:

రాష్ట్రంలో వాతావరణ మార్పులు తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఉపరితల ఆవర్తనాలు, ద్రోణి తూర్పు గాలుల ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులు, వడగళ్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి జిల్లా వ్యాప్తంగా కుండపోత వర్షం దంచికొట్టింది. రాత్రి 9 గంటల నుంచి సుమారు రెండు గంటల పాటు ఏకధాటిగా వర్షం కురుస్తూనే ఉంది. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. డ్రైనేజీలు పొంగి ప్రవహించాయి. అకస్మాత్తుగా వర్షం రావడంతో వాహనదారులు, ప్రజలు పరుగులు తీశారు. రాత్రి సమయంలో అది కూడా షాపులలో పనిచేసే వారు, ఇతరులు ఇంటికి వెళ్లే సమయం కావడంతో వారంతా ఆయా పని ప్రదేశాల్లోనే ఉండిపోవాల్సి వచ్చింది. వర్షం తగ్గిన తర్వాత ఇంటిదారి పట్టారు. అయితే మహారాష్ట్ర మరాఠ్వాడా ప్రాంతం,



మధ్య మహారాష్ట్ర ప్రాంతాల్లో సముద్ర మట్టానికి 0.9 కిలో మీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. అదే విధంగా దక్షిణ అంతర్గత కర్ణాటక నుంచి మధ్యప్రదేశ్ వరకు తూర్పు గాలుల్లో ద్రోణి ఏర్పడింది. మరో ఉపరితల ఆవర్తనం ఉత్తరాంధ్ర తీరం సమీపంలో ఏర్పడటంతో ఇవన్నీ కలిసి తెలంగాణ రాష్ట్రంలో వర్షాలను ప్రభావితం చేస్తున్నట్లు అధికారులు తెలుపుతున్నారు. అయితే రాత్రి సమయం కావడంతో రైతులు తమ కల్లాల్లో ఆరబెట్టిన మిర్చిని కాపాడుకునేందుకు పరుగులు తీశారు. అయినా కానీ మిర్చి కల్లాల్లోనే తడిసిపోయింది. పాల్వంచ మండలం తోగ్గూడెంలో రైతులు కల్లాల్లో ఆరబోసిన మిర్చి పంట వర్షానికి తడిసిపోయింది. కోతకొచ్చిన వరి పొలాల్లోకి నీరు చేరడంతో రైతులు నీటిని దిగువకు తీసేందుకు పొలాలకు గండి కొట్టారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేయాలి ..

## - ప్రజలకి ఇచ్చిన హామీలు అమలు కోసం ఇంటింటికి సిపిఎం..

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 4 – ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చే ముందు అనేక హామీలను గుప్పించిన రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తామని ప్రకటించి ప్రజా పాలన ,ప్రజాస్వామ్య యుతంగా నిర్వహించడం జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఇచిన మాట నిలబెట్టుకోవాలని లేదంటే. ఈ ఆరు గ్యారంటీ లతో పాటు, ఇతర సంక్షేమ పథకాలు, స్థానిక సమస్య లపై సిపిఎం ఆధ్వర్యంలో సమస్య ల అధ్యయన యాత్ర ను నిర్వహిస్తున్నామని దీనిని జయప్రదం చేయాలనీ సిపిఎం రాష్ట్ర నాయకులు ఏజె రమేష్ పిలుపునిచ్చారు. శుక్రవారం కొత్తగూడెం సీపీఎం ఆఫీస్ మంచికంటి భవన టౌన్ పార్టీ సభ్యుల మండల స్థాయి వర్క్ షాప్ భూక్యా రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ వర్క్ షాప్ ను ఉద్దేశించి ఏజె రమేష్ మాట్లాడుతూ... పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ అధ్యయన యాత్ర లు జరుగుతున్నాయని అందులో భాగంగానే కొత్తగూడెం పట్టణంలో లో ఉన్న వార్డు, గ్రామాల్లో ఈ యాత్ర లు జరుగుతాయని ఈ సందర్భంగా ఇంటింటికి సిపిఎం పార్టీ నాయకులు వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరుపై సర్వేలు నిర్వహిస్తామని అన్నారు. గడచిన ఏడాదిన్నర పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన హామీలు అమలు తీరుపై సర్వే అనంతరం .. బస్తీల్లో ప్రదర్శనలు, నిరసన కార్యక్రమం లు, జిల్లా,రాష్ట్ర వ్యాప్త ఉద్యమ కార్యాచరణ ఉంటుందని




ప్రజలందరూ దీనిలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రజలకిచ్చిన హామీలు అమలు కాకుంటే ఇక కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉద్యమ సెగలు తగలే కాలం ఆసన్నమైందని ఆయన హెచ్చరించారు. ప్రజల వద్దకు సిపిఎం ప్రతినిధులు వచ్చినప్పుడు ప్రజలు వాస్తవాలను తెలియజేయాలని, ప్రజలలో ఉన్న అనేక సమస్యలు పరిష్కరించాలని ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ వర్క్ షాప్ లో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు నందిపాటి రమేష్, పట్టణ కమిటీ సభ్యులు జూనుమల్ల నాగేష్, అప్పికట్ల జయశ్రీ, ఆవుల శ్రీరాములు, అన్నవరపు ఇందిరా, నాగకృష్ణ , శాఖ కార్యదర్శులు, పార్టీ సభ్యులు సానుభూతివరులు తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# ప్రైవేట్ ట్యాక్సీ సంస్థలను తక్షణమే నిషేధించాలి

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 4 – ప్రభాతవార్త:



ఆటో డ్రైవర్ల జీవనంపై పెను ప్రమాదం సృష్టిస్తున్న ప్రైవేటు టాక్సీ సంస్థలైన ఉబర్, ఓలా మరియు రాపిడో లను తక్షణమే కొత్తగూడెంలో నిషేధించాలంటూ కొత్తగూడెంలోని ఆటో వర్కర్స్ యూనియన్ అన్ని అడ్డాల అధ్యక్షులు సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య, కార్యదర్శి బత్తుల సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి కృష్ణ హాజరయ్యారు. రాపిడ్ లాంటి ప్రైవేట్ సంస్థలను రద్దు చేయాలని డిమాండ్ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలంటే వందలాదిమంది ఆటో సోదరులతో కొత్తగూడెం పట్టణంలో భారీ ర్యాలీ తీయాల్సిన అవసరం ఉంది అని అధ్యక్షుల సమక్షంలో రాష్ట్ర అధ్యక్షులు తెలియపరిచారు. ఈ యొక్క భారీ ర్యాలీ 8వ తారీకు మంగళవారం నాడు స్థానిక పోస్ట్ ఆఫీస్ సెంటర్ నుంచి ఆర్డీఓ ఆఫీస్ వరకు ర్యాలీ జరపాల్సి ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెంలోని అన్ని అడ్డాల అధ్యక్షులు పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేశారు.

# అంగన్వాడీ కేంద్రానికి కుర్చీలు అందజేత



లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 4 – ప్రభాతవార్త:

మండలపరిధిలోని గట్టుమల్ల పంచాయతీ గంగమ్మ కాలనీ అంగన్వాడి కేంద్రమునకు టీం సంభవ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నదీమ్,యాసిన్ వారి ఆర్థిక సహకారంతో రంజాన్ పండగను సందర్భంగా 30 కుర్చీలను ప్రాజెక్టు సిడిపిఓ లక్ష్మీప్రసన్న చేతులమీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ... అంగన్వాడీ సెంటర్లో పిల్లలకు గర్భిణీలకు బాలింతలకు పౌష్టిక ఆహారం అందించే విధంగా అంగన్వాడీ కేంద్రాలు అభివృద్ధి చెందుతున్నాయి అన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు కుర్చీలను వితరణ అందించిన టీం సంభవ ఫౌండేషన్ హైదరాబాద్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వాలంటీర్ సెక్టార్ సూపర్వైజర్ శారద, అంగన్వాడీ టీచర్ జ్యోతి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మినీ అంగన్‌వాడీ టీచర్లకు పూర్తి వేతనాలు ఇవ్వండి

### - ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరాటి ప్రసాద్

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 4 - ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రం లో ఐసీడియస్ లో మినీ అంగన్వాడీ కేంద్రాలలో పని చేస్తున్న టీచర్స్ రెండు రకాల పనులు వర్కర్ పని, టీచర్స్ పనులు చేస్తున్న సందర్భంగా అనేక పోరాటాలు నేపథ్యంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో 24 రోజుల సమ్మె భాగంగా కెసిఆర్. మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్యమంత్రి 4వేల మినీ కేంద్రాలు మెయిన్ కేంద్రాలు గా ప్రమోట్ చేస్తూ కేంద్రం ప్రభుత్వం కి లేఖ ఇచ్చి అనుమతి పొందారు. ఆ సమయంలో ఎన్నికలు కోడ్ రావటం ప్రభుత్వం మార్పు జరిగి నూతన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రావటంతో ఐసీడియస్ శాఖ మంత్రి సీతక్క ప్రమాణం అనంతరం తొలి సంతకం మినీ అంగన్వాడీ కేంద్రాలు ని మెయిన్ సెంటర్ లగ ప్రమోట్ చెసి జీవో ఇచ్చి అట్టి పదోన్నతి పొందిన వారికీ మంత్రులు, ఎమ్మెల్యేల చేతులు మీదుగా ప్రమోషన్ కాపీ లు అందించారు. పెరిగిన వేతనం 4 నెలలు పాటు 7650 నుండి 13650 రూపాయలు పెంచి ఇచ్చారు అని, ఆ తరువాత నుండి గత 10 నెలలుగా పెంచిన జీతం 13650 ఇవ్వకుండా మళ్లీ హాఫ్ జీతం 7650 రూపాయలు ఇస్తున్నారు అని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ ప్రభుత్వం తప్పుడు చర్యల ను తప్పు బట్టారు. మంత్రి సీతక్క తోలి సంతకం కి ప్రభుత్వం లో విలువ లేదా అని ప్రశ్నించారు. తక్షణమే పెండింగ్ జీతాలు ఏరియర్స్ తో పాటు ప్రతి నెల నెల పెరిగిన గౌరవ వేతనం అమలు పర్చాలి అని ప్రభుత్వం కి విజ్ఞప్తి చేశారు. బిల్ ఓ డ్యూటీ రద్దు చేయాలి అని కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు ని జి ఓ ను అమలు పర్చాలి అని, పెండింగ్ బిల్స్ తక్షణమే చెల్లించాలి అని కోరినారు. ఈ సందర్భంగా కలెక్టర్ గారికి. జిల్లా ఐసీడియస్ పిడి కి సమస్యలు పై వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోనే మణి. జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి అరుణ, విజయ, సరస్వతి. భారతి, నీరజ, వినోద, లలిత, సరోజిని, తదితరులు పాల్గొన్నారు.

## పేదలు లేని రాజ్యం కోసం పోరాటాలు చేద్దాం..

### - దొడ్డి కొమరయ్య ఆశయ సాధనకై కృషి చేద్దాం...

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 4 - ప్రభాతవార్త:



స్థానిక మంచికంటి భవన్ లో గురువారం నాడు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జయంతి కార్యక్రమం సిపిఎం కొత్తగూడెం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముందుగా కొమరయ్య చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజె రమేష్ పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఏజె రమేష్ మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించి నైజాములకు వ్యతిరేకంగా ఉద్యమించిన మహోన్నత వ్యక్తి ,తొలి అమరుడు దొడ్డి కొమరయ్య వారసత్వాన్ని పనికి పుచ్చుకొని భూమి లేని పేదలు ఈ భూమిపై ఉండకూడదు అనేటువంటి లక్ష్యంతో ఆనాటి అమరవీరుల ఆశించిన లక్ష్యానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు ఉద్యమించి పేదలు లేని రాజ్యాన్ని తీసుకురావాలని ఏజె రమేష్ అన్నారు. నాలుగు వేలమంది అమరులు అశువులు బాసిన చరిత్ర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అని బానిస వ్యవస్థను రద్దు చేయాలని, దున్నేవాడికే భూమి ఇవ్వాలని, కూడు, గుడ్డ, నివాసం కల్పించాలని జరిగిన మహత్తర పోరాటం నేటి తరానికి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు నందిపాటి రమేష్ , జునుమాలా నాగేష్, ఆర్టికల్ల జయశ్రీ, ఆవుల శ్రీరాములు, ఆలేటి శ్రీనివాసాచారి, అన్నవరపు ఇందిరా, నాగకృష్ణం, గడల నరసింహారావు, జయలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ముగిసిన ఉగాది సంబురాలు

### - ఆకట్టుకున్న కళాకారులకు సాంస్కృతిక ప్రదర్శనలు




పాల్వంచ టౌన్, ఏప్రిల్ 4 - ప్రభాతవార్త:

పాల్వంచ కళాపరిషత్ ఆధ్వర్యంలో గత 22 సంవత్సరాలుగా జరుగుతున్న ఉగాది ఉత్సవాలు నాలుగు రోజులపాటు ఘనంగా జరిగాయి. 30వ తేదీన ప్రారంభమైన ఉగాది సంబురాలు ఇటీవల ముగిశాయి. నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొని వేడుకలను ప్రారంభించారు. అనంతరం కళాపరిషత్ గౌరవ అధ్యక్షుడు బిక్కసాని సుధాకర్‌రావు అధ్యక్షతన సభా కార్యక్రమం జరిగింది. ప్రభుత్వ నంది అవార్డు గ్రహీత, నాటక రచయిత, విమర్శకులు దేవేంద్రకు పాల్వంచ కళాపరిషత్ ఉగాది పురస్కారం అందజేశారు. గతంలో ఈ పురస్కారాన్ని ప్రముఖ కవి అందెశ్రీ, గోరేటి వెంకన్న, దేశపతి శ్రీనివాస్, జయరాజు, శిరంశెట్టి కాంతారావు, దిలావర్ తదితరులు పొందారు. కవిత పోటీలకు 56 మంది కవులు తమ రచనలను ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ జాతీయవాదం పరిణామాలపై కవితలు పంపారు. కార్యక్రమంలో సాబీర్‌పాషా, నాగ సీతారాములు, కొత్వాల శ్రీనివాసరావు, సిద్దార్థరెడ్డి, పాకాలపాటి రోషయ్య చౌదరి, మంతపురి రాజుగౌడ్, వేముల కొండలరావు, నామా బుచ్చయ్య, లింగమూర్తి పాల్గొన్నారు.

## గురుకులంలో 60 సీట్లు సాధించిన ఎక్సలెంట్ విద్యార్థులు




జూలూరుపాడు, ఏప్రిల్ 4 - ప్రభాతవార్త:

ఇటీవల జరిగిన ఐదో తరగతి గురుకుల ప్రవేశపరీక్షలలో స్థానిక ఎక్సెలెంట్ విద్యార్థులు అత్యధిక సీట్లు సాధించారు సాధించిన 60 మంది ఎక్సలెంట్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు కరస్పాండెంట్ ఆరబోయిన హుస్సేన్ అభినందనలు తెలియజేశారు. సాయి ఎక్సలెంట్ విద్యాలయం నందు ఫిబ్రవరి 23 న గురుకుల ఎంట్రెన్స్ ఎగ్జామ్ నిర్వహించారు ఈ ఎంట్రన్స్ పరీక్ష నందు 60 మంది విద్యార్థులకు పైగా సీట్లు సాధించారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ హుస్సేన్ మాట్లాడుతూ జూలూరుపాడు మండల కేంద్రం నందు ఎక్సలెంట్ విద్యాలయం ప్రతి సంవత్సరం నవోదయ గురుకులంలో సాయి ఎక్సలెంట్ విద్యాలయం సీట్లు సాధించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. అదేవిధంగా మా సంస్థ నందు ప్రతి విద్యార్థికి ప్రత్యేక శిక్షణతో పాటు గ్రామస్థాయిలో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామన్నారు కాంపిటేటివ్ ఎగ్జాంలో సీట్లు సాధించి జిల్లా స్థాయిలో మంచి గుర్తింపు ఇచ్చిన విద్యార్థులకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాకుండా తక్కువ ఫీజు తో నాణ్యమైన విద్యను అందిస్తున్న ఘనత మా సాయి ఎక్సలెంట్ స్కూల్ ది అని ఆయన అన్నారు 2025..26నుండి విద్యా సంవత్సరానికి గాను సీబీఎస్ఈ. కేరళ టీచర్స్ తో విద్యా బోధన సాగిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జై శివకుమార్ , ఎకడమిక్ డైరెక్టర్ బి సరిత, ఉపాధ్యాయిని .ఉపాధ్యాయులు రాంబాబు ,మృదుల్, అనిత, తి. సరిత, నవీన ,భాను, పావని, కళ్యాణి ,దుర్గ భవాని ,నవ్య ,ప్రశాంతి, రజిత ,నందిని, పద్మ ,సత్యవతి ,జమున ,అరుణ ,యోగా టీచర్ ప్రమీల ,మరియు తల్లిదండ్రులు నవీన్ రెడ్డి ,విద్యార్థి, విద్యార్థినులు పాల్గొన్నారు.




## బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం

### - రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 4 - ప్రభాతవార్త:



తెలంగాణా రాష్ట్రంలోని పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయమని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని టీచర్స్ కాలనీ లో గల చౌక దుకాణాన్ని కొత్వాల సందర్శించారు. తెల్ల రేషన్ కార్డు దారులకు పంపిణి చేస్తున్న సన్న బియ్యంను కొత్వాల పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు, కాంగ్రెస్ కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పౌరసరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిల ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ... రాష్ట్రంలోని అన్ని వర్గాల బాగోగుల కోసం ప్రభుత్వం తోపాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. గతంలో రేషన్ కార్డుదారులకు దొడ్డు బియ్యం పంపిణీ చేసేవారని, గత ఎన్నికల వాగ్దానాల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టిందని కొత్వాల అన్నారు. ప్రజలు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, కాల్వ భాస్కరరావు, దేవీలాల్, బాలినేని నాగేశ్వరరావు, చింతా నాగరాజు, పైడిపల్లి మహోహార్, వైంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, చాంద్ పాషా, పైడిపల్లి మహేష్, నల్లమల్ల సత్యం, పులి సత్యనారాయణ, వాసుమల్ల సుందర్ రావు, సందు ప్రభాకర్, ఉండేటి శాంతివర్దన్, షేక్ బాషా, రాములు నాయక్, గండమల్ల రాము, లింగ్య నాయక్, కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి, షఫి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మన్నే సతీష్‌ను కలిసిన కొత్వాల

పాల్వంచ టౌన్, ఏప్రిల్ 4 - ప్రభాతవార్త:



జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ఇంచార్జి మన్నే సతీష్ ను రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల మర్యాద పూర్వకంగా కలిశారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ దేశవ్యాప్తంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమానికి కొత్తగూడెంకు వచ్చిన కొత్తగూడెం నియోజకవర్గం ఇంచార్జి మన్నే సతీష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు మాట్లాడారు. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలో చేపట్టిన ర్యాలీలో కొత్వాల పాల్గొన్నారు. పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసే కార్యక్రమంలో సతీష్ తో కలిసి కొత్వాల పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో కొత్వాల వెంట పాల్వంచ కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, పైడిపల్లి మహేష్, షేక్ చాంద్ పాషా, సందు ప్రభాకర్, ఉండేటి శాంతివర్దన్, తదితరులు పాల్గొన్నారు.

# దళారులను నమ్మి మోసపోవద్దు..

## - కొనుగోలు కేంద్రలను సద్వినియోగం చేసుకోండి

## - చింతకాని సొసైటీలో కొనుగోలు కేంద్ర ప్రారంభం



చింతకాని ప్రభాతవార్త ఏప్రిల్ 4:

రైతులు దళారులను నమ్మి మోసపోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని చింతకాని సహకార సంఘం అధ్యక్షులు కొండపల్లి శేఖర్ రెడ్డి కోరారు. శుక్రవారం చింతకాని సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మార్క్ ఫెడ్ డిఎం సునీత, తహసిల్దార్ కూరపాటి అనంతరాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తమ మొక్కజొన్న పంట మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రంలో విక్రయించి క్వింటాకు రూ.2225 మద్దతు ధర పొందాలన్నారు. తేమ శాతం 14 మించి ఉండకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్ మానస, ఆత్మ కమిటీ డైరెక్టర్లు కొప్పుల గోవిందరావు తూము కోటేశ్వరరావు,సహకార సంఘం, ఉపాధ్యక్షులు మాదినేని రవి డైరెక్టర్లు కిలారు మనోహర్ బాబు నన్నక కోటయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు నాయకులు కన్నెబోయిన గోపి, సహకార సంఘం సీఈవో ఎం శ్రీనివాసరావు సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్



ముదిగొండ ప్రభాతవార్త :

మండలంలోని వల్లభి మరియు మల్లారం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల్ నాగేశ్వరరావు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులందరూ ఈ కొనుగోలు కేంద్రాలను ఉపయోగించుకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. యాసంగిలో కూడా సన్న వడ్లకు ప్రజా ప్రభుత్వం బోనస్ ఇస్తుంది కాబట్టి ఈ అవకాశాన్ని రైతు సోదరులు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, బిచ్చల బిక్షం, రాఘవ గ్రామ దీపికలు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలి

## - ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలి

## - టీఎస్ యుటిఎఫ్

బోనకల్, ప్రభాతవార్త:



రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగాన్ని మరింత బలోపేతం చేయాలని, అదే క్రమంలో ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులు ప్రారంభించాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు.రామకృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక బోనకల్ లో టీఎస్ యుటియఫ్ అధ్యక్షులు చిన్న రంగారావు అధ్యక్షతన జరిగిన టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ,దానిలో భాగంగా పూర్వ ప్రాథమిక తరగతులను ప్రాథమిక పాఠశాలల్లో ప్రారంభించాలని, ఆ విధంగా ప్రారంభించటం వలన ప్రభుత్వ ప్రాథమిక విద్యారంగం బలోపేతం అవుతుందని అన్నారు. బడుగు,బలహీన వర్గాల ప్రజలకు ఆర్థిక సౌలభ్యం కలుగుతుందని, పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. రాబోయే విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్యను పెంచాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంబంధించి రెండవ వేతన సవరణ సంఘం రిపోర్టును వెంటనే తెప్పించి 2023 జులై నుండి నూతన పిఆర్సీ అమలు చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినప్పటికీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేదని చెప్తూ ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు ఇంకా క్లియర్ చేయకపోవడం దారుణమని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు 5 డిఏలు పెండింగులో ఉండటం విచారకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా నాయకులు సద్దాబాబు, మండల ఉపాధ్యక్షురాలు సౌభాగ్య లక్ష్మి, మండల నాయకులు పి.నరసింహారావు, యన్.వెంకటేశ్వర్లు, యన్.నిర్మల కుమారి, నరేంద్ర సింహ, యు.గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో రేషన్ కార్డుల పరిశీలన



బోనకల్, ప్రభాతవార్త :

ప్రజా పాలన కార్యక్రమంలో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న కుటుంబాలను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. దీంతో శుక్రవారం బోనకల్ మండల వ్యాప్తంగా 22 గ్రామాల్లో రెవెన్యూ అధికారులు పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తాసిల్దార్ పున్నం చందర్. ముష్టికుంట్ల గ్రామంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులైన కొత్త రేషన్ కార్డులు కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగినదని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ. నవీన్. జూనియర్ అసిస్టెంట్ నాగార్జున రెడ్డి. పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు




# దేశంలో సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం

## - సన్న బియ్యం పంపిణీలోనాగసురరెడ్డి వెల్లడి

చింతకాని ప్రభాతవార్త ఏప్రిల్ 4 :



సన్న బియ్యం పంపిణీ దేశంలోనే చారిత్రాత్మకమని కాంగ్రెస్ నాయకులు ఇనుకుర్తి నాగసురారెడ్డి అన్నారు. మండల పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో శుక్రవారం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందించటం గొప్ప విషయం అన్నారు. ఇలాంటి పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికి ఆహార భద్రత కల్పించే లక్ష్యంతో డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక విద్యుత్ ప్రణాళిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈ పథకాన్ని రూపకల్పన చేయటం ఎంతో గొప్పది అన్నారు నేటి నుంచి రాష్ట్రంలో ప్రతి ఒక్కరు దొడ్డు బియ్యం తినే అవసరం లేకుండా సన్నబియ్యం అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం అధిక నిధులు ఖర్చుపెట్టి పనిచేస్తుందని తెలియజేశారు. కుటుంబంలో ప్రతి ఒక్కరికి 6 కేజీల చొప్పున సన్న బియ్యం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అలవాల జనార్దన్ రావు, మండది వెంకటేశ్వరరావు, సిపిఐ నాయకులు మండే కృష్ణయ్య, మండే రామలింగయ్య సిపిఎం నాయకులు వత్సవాయి జానకిరాములు, కొల్లి నారాయణ, లింగం కోటేశ్వరరావు, చింతకాని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు, గ్రామ పెద్దలు మండే చంద్రయ్య, రెడ్డిమల్ల వెంకటరెడ్డి, రేషన్ డీలర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను లింగాల పరామర్శ

చింతకాని ప్రభాతవార్త :



ఏప్రిల్ 4 మండల పరిధిలోని నేరడ గ్రామంలో ఇటీవల చనిపోయిన టిఆర్ఎస్ పార్టీ కుటుంబాలను మాజీ జిల్లా పరిషత్ ఛైర్మన్ టిఆర్ఎస్ పార్టీ మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు శుక్రవారం పరామర్శించారు మొదటిగా వడ్డేపూడి చిన్న నరసయ్య ఇటీవల మరణించడంతో వారి చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగడ సానుభూతిని తెలియజేశారు అనంతరం షేక్ నాగుల మీరా కుటుంబాన్ని పరామర్శించి ఎవరు అధైర్య పడద్దని పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు పరామర్శించిన వారిలో చింతకాని టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు జిల్లా టిఆర్ఎస్ నాయకులు మంకెన రమేష్ ,గడ్డం శ్రీను వేముల నరసయ్య నన్నక కోటయ్య చెవుల ప్రసాదు శంకర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# రైతుల ధాన్యంకు కటింగ్ పెడితే మిల్లర్‌ల పై క్రిమినల్ చర్యలు

**-అరకేజి తరుగు తీసినా కేసులు పెట్టి మిల్లర్‌లను జైలుకు పంపిస్తాం**
**-రైతుల విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దు**
**-రాభోయే వారం రోజులలో కొత్త రేషన్‌కార్డులు మంజూర్**
**-యాసంగి సన్నవడ్లకు రూ.500లు బోనస్ చెల్లిస్తాం**
**-శ్రీరామనవమి తర్వాత ఇందిరమ్మ ఇళ్ళ మొదటి దశ ఏర్పాట్లు**
**-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**

నేలకొండపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:

రాష్ట్రంలో రైతుల వద్ద నుంచి మిల్లర్లు కొనుగోలు చేసే ధాన్యంను కటింగ్ పెడితే చట్టపరంగా క్రిమినల్ చర్యలు చేపడతామని, అరకేజి ధాన్యం తరుగు తీసినా కేసులు పెట్టి మిల్లర్‌లను జైలుకు పంపిస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. రాష్ట్రం వ్యాప్తంగా రైతుల విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని ఆయన చెప్పారు. శుక్రవారం కట్టుకాచారం గ్రామం వద్ద రూ.3కోట్ల వ్యయంతో నిర్మించనున్న రాయగూడెం టూ తక్కెళ్ళపాడు వయా కట్టుకాచారం రహదారి వరకు చేపడుతున్న రోడ్డు అభివృద్ధి, పటిష్టపర్చు పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శంఖుస్థాపన చేసారు. అలాగే, బోదులబండ గ్రామం నందు గ్రామ పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆయన ప్రారంభించారు. అనంతనగర్ గ్రామం వద్ద రూ.2కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 33/11 కేవి విద్యుత్ సబ్‌స్టేషన్





నిర్మాణ పనులకు ఆయన శంఖుస్థాపన చేసారు. ఈ సందర్భంగా జరిగిన ఆయా సమావేశాలలో ముఖ్యఅతిధి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో రూ.950 కోట్లకు పైగా రోడ్డు నిర్మాణ పనులు మంజూర్ చేసినట్లు ఆయన చెప్పారు. కట్టుకాచారం గ్రామం మొత్తం మీద రూ.6కోట్ల 61 లక్షల పనులు మంజూర్ చేసినట్లు ఆయన చెప్పారు. రోడ్డు నిర్మాణ పనులు పూర్తి కాగానే కట్టుకాచారం గ్రామంకు బస్ సౌకర్యం కల్పిస్తామని ఆయన అన్నారు. రాభోయే వారం రోజులలో కొత్త రేషన్‌కార్డులు మంజూర్ చేస్తామని ఆయన చెప్పారు. యాసంగి పంట కొనుగోళ్ళ లోను సన్నవడ్లకు రూ.500లు బోనస్ చెల్లిస్తామని ఆయన చెప్పారు. శ్రీరామనవమి తర్వాత రాజకీయాలకు అతీతంగా అర్హులైన నిరుపేదలు అందరికి మొదటి దశలో ఇందిరమ్మ ఇళ్ళు కట్టుకునే విధంగా చర్యలు చేపట్టనున్నట్లు ఆయన చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం కోసం గ్రీన్ చానల్ ద్వారా నాలుగు దశలలో నిధులు విడుదల జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళ క్రింద సొంత స్థలం ఉన్న వారికి రూ.5లక్షలు ఆర్థిక సహాయం నాలుగు విడతలలో అందచేస్తామని ఆయన చెప్పారు. విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణంతో నిరంతరం విద్యుత్ సరఫరా బలోపేతం అవుతుందని ఆయన చెప్పారు. రైతులకు, గృహ అవసరాలకు, పారిశ్రామిక అవసరాలకు నాణ్యమైన విద్యుత్‌తో పాటు ఎటువంటి కరెంట్ కోతలు లేకుండా ఉండేందుకే విద్యుత్ సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. రాష్ట్రంలో 25లక్షల 65వేల మంది రైతులకు రూ.20వేల 671 కోట్లు నిధులను రూ.2లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు ఆయన చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లుకే గ్యాస్ సిలెండర్ సరఫరా వంటి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలక్టర్ శ్రీనివాసరెడ్డి, ఆర్‌అండ్‌బి ఎస్ఈ యుగందర్, విద్యుత్‌శాఖ సిఈ రాజుచౌహన్, ఆపరేషన్ సర్కిల్ ఎస్ఈ ఈ.శ్రీనివాసాచారీ, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్‌కుమార్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, ఖమ్మం ఆర్డివో నర్సింహరావు, విద్యుత్‌శాఖ డీలు సిహెచ్ నాగేశ్వరరావు, హీరాలాల్, పాలేరు నియోజకవర్గం ప్రత్యేక అధికారి రమేష్, మిషన్ భగీరధ ఈఈ వాణిశ్రీ,

నేలకొండపల్లి మండల తహసీల్దార్ బి.మాణిక్యరావు, ఎంపిడివో యం.యర్రయ్య, మండల ఏవో ఎం.రాధ, విద్యుత్ ఏఈ కే.రామారావు, ఆర్వై బి.రవికుమార్, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల కాంగ్రెస్ నాయకులు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, చెరువు



స్వర్ణ, కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, మైసా శంకర్, మామిడి వెంకన్న, లక్కం ఏడుకొండలు, అనంతు కాశయ్య, కట్టెకోల నాగేశ్వరరావు, రాయపూడి నారాయణరావు, దోసపాటి చంద్రశేఖర్, వల్లాల రాధాకృష్ణ, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, జెర్రిపోతుల అంజనీ, గుండా బ్రహ్మం, చిట్టెంశెట్టి వెంకటేష్, గోవిందు, జంగం లక్ష్మీనారాయణ, పులిమి వీరారెడ్డి, పులిమి నిర్మల, మీసా ముత్తయ్య, మీసా నాగేశ్వరరావు, కట్టెకోల సుధాకర్, యెనికె జానకిరామయ్య, ఏటుకూరి పుల్లయ్య, ఆరెకట్ల గురవయ్య, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామం భజే ఆడియో పాట సిడిని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

భద్రాచలం, ప్రభాతవార్త :




దేశ విదేశాల నుండి శ్రీ సీతారామచంద్ర స్వామిని దర్శించుకునే భక్త జనానికి వినుల విందైన సంగీతంతో పాటు, మైమరిపించే గానామృతంతో భక్తజనం పులకించడానికి ఎన్నిసార్లు విన్న తనివి తీరని రామాయణ గాథ భద్రాచల సీతారామ చంద్ర స్వామిదని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏ ఆర్ మ్యూజికల్స్ సంస్థ వారు రూపొందించిన రామం భజే ఆడియో పాట సిడిని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి చరిత్ర ఎన్ని సార్లు చదివినా, పాటలు విన్న తనివి తీరదని, అటువంటి సీతారామచంద్ర స్వామి కొలుస్తూ ఆయన చరిత్రను పాట రూపంలో రూపొందించి భక్తుల దరికి చేరడంలో కృషిచేసిన ఏఆర్ మ్యూజికల్స్ సంస్థ సభ్యులకు ఈ సందర్భంగా అభినందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఆర్ మ్యూజిక్ అధ్యక్షులు శ్రీరామ్, రమేష్, హరినాథ్, సభ్యులు రచయిత మూర్తి, గాత్రం అరుణ రామ్, సంగీతం దేవి ప్రేమ్, వీరభద్రరావు, లక్ష్మి శివరాంజీ, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# రామభక్తిని చాటుకున్న డా.బీ.వీ.సీతారామరాజు

**-నిత్యాన్నదాన పథకానికి రూ.50వేల విరాళం**

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త ::

భద్రాచలం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా గల మెడిలైఫ్ హాస్పిటల్ వైద్యుడు డా.బీ.వీ.సీతారామరాజు తన రామభక్తిని చాటుకున్నారు. శుక్రవారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి తన వంతుగా రూ.50వేల విరాళాన్ని దేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబాకు అందించారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహింపజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. అదేవిధంగా సూపరింటెండెంట్ సాయిబాబా శాలువాతో సత్కరించి శ్రీస్వామి వారి మెమోంటోను, శ్రీస్వామి వారి ప్రసాదాన్ని వితరణ గావించారు. ఈ సందర్భంగా పలువురు పట్టణ ప్రముఖులు వ్యాఖ్యానిస్తూ .. డా.బీ.వీ.సీతారామరాజు ఏజెన్సీ ప్రాంతాలలోని ప్రజలకు మెరుగైన వైద్యంలో పాటు భద్రాచలం పట్టణానికి శ్రీసీతారాముల దర్శనార్థం అధిక సంఖ్యలో విచ్చేసే భక్తుల సౌకర్యార్థం తన వంతు సేవలు అందిస్తుంటారని కొనియాడారు.



# భద్రాద్రిలో ఆహార కేంద్రాలపై ప్రత్యేక నిఘా

**-భక్తులే టార్గెట్‌గా అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు**
**-ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఆహారాలు నాణ్యతగా, రుచిగా ఉండాలి**
**-మాంసాహార పదార్థాలు విక్రయిస్తే ఉపేక్షించేది లేదు**
**-ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారుల ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు**

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలో ఈ నెల 6,7వ తేదీలలో భద్రాద్రి రామయ్య కళ్యాణం,మహాపట్టాభిషేకాలకు అధిక సంఖ్యలో





భక్తులు వస్తారని, వారు ఆహారాన్ని తీసుకోవడానికి హోటళ్ళకు, రెస్టారెంట్‌లకు వస్తుంటారని, వారిని లక్ష్యంగా చేసుకుని హోటల్, రెస్టారెంట్ నిర్వహకులు అత్యుత్సాహం చూపిస్తే సహించేది లేదని ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలో మానస, కల్కి, గౌతమీస్పైస్,రాఘవేంద్ర, గీతాంజలి, అన్నమయ్య, సాయిబాలాజీ, మధువన్, అనిల్‌రెస్టారెంట్, వెంకటేశ్వర విలాస్, తదితర ఆహార కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. హోటళ్ళను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని, భక్తులను లక్ష్యంగా చేసుకుని అధిక ధరలకు ఆహారం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భద్రాచలంలోని ప్రతి ఆహార కేంద్రాల్లో ఆధ్యాత్మికతత ఉట్టిపడేలా నాణ్యతగా, రుచిగా ఉండాలని, అవి తిన్న భక్తులు, పర్యాటకులు వ ం ధ ే ం రా న ం భ ే ా తి పొందాలని పేర్కొన్నారు. అంతేకానీ శుభ్రం లేకుండా, ఎలా పడితే అలా ఆహారాన్ని విక్రయిస్తే ఊరుకునేది లేదని అన్నారు. ముఖ్యంగా శ్రీరామనవమి, మహాపట్టాభిషేకం రోజులలో మాంసాహార పదార్థాలు విక్రయిస్తే ఉపేక్షించేది హెచ్చరించారు. ఆహార ఐటెమ్స్ యొక్క ధరల పట్టికను కనపడే విధంగా అమర్చాలని సూచించారు. ఆహార పదార్థాల తయారీలో వాడే ముడి సరుకుల ప్యాకెట్‌లపై ఒకటికి రెండు సార్లు కాల పరిమితిని చూసుకుని వినియోగించాలని, కాలం చెల్లిన సరుకులను వినియోగిస్తే సహించబోమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఎస్‌వో వరదరాజు, డీటీసీఎస్‌లు రాజు, మహేష్, శివకుమార్, పాషా, యూడీఆర్‌ఐలు వెంకటేశ్వర్లు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్యకు రెండు ఇత్తడి గొడుగులు వితరణ

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి యూఎస్‌ఏకు చెందిన బుర్ర అరుణ్, బుర్ర రత్నబాల దంపతులు రూ.1.15లక్షల విలువ గల రెండు ఇత్తడి గొడుగులను సమర్పించారు. శుక్రవారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన వీరు ముందుగా ఈ గొడుగులను దేవస్థాన అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు దర్శన ఏర్పాట్లను గావించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.



# సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలి







**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి**

**13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఉచిత సరఫరా**

**నూతన రేషన్ కార్డు దరఖాస్తుల స్క్రూటిని వేగవంతం చేయాలి**

**సన్న బియ్యం సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్షించిన మంత్రి ఉత్తమ్, సి.ఎస్**

**ఖమ్మం, ఏప్రిల్ 04ప్రభాతవార్త :**

రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి, సన్న బియ్యం సరఫరాపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షి ంచారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..40 రూపాయలు పైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితంగా దొడ్డ బియ్యం సరఫరా చేశామని, చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70 నుంచి 80 శాతం వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని తెలిపారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని అన్నారు. రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా రవాణా వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి సన్న బియ్యం రవాణాపై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ.. సన్న బియ్యం సరఫరా కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా లాంచ్ చేయడం జరిగిందని, దీనికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కారణంగా రేషన్ షాపుల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగి పోతున్నందున బియ్యం రవాణా వేగవంతం చేయాలని, రేషన్ షాపుల వద్ద అవసరమైన మేర బియ్యం అందుబాటులో పెట్టాలని అన్నారు. పేదల ఇంటికి సన్న బియ్యం సరఫరా అతి గొప్ప విజయమని అన్నారు. నూతన రేషన్ కార్డుల దరఖాస్తుల స్క్రూటిని వేగవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




**ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లురల్, ఖమ్మం రూరల్**



## బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా

**క్రైమ్ ఖమ్మం ఏప్రిల్ 4 ప్రభాతవార్త**

ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్లో బాధ్యతలు నిర్వ హీ స్తూఇటీవల మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ బి పాప బాధిత కుటుంబానికి శుక్రవారం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ భద్రత ఎక్స్ గ్రేషియా చెక్కునుఅంద చేశారు, పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలోఆయన మాట్లాడుతూ, రూ ఎనిమిది లక్షల చెక్కును స్వయంగా అంద చేయడం జరిగిందని తెలిపారు శాఖ పరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించటానికి పోలీసు అధికారులు అందుబాటులో ఉంటారని సూచించారు, పోలీసు కుటుంబాలనుఅనువిధానం ఆదుకుంటామని భరోసా కల్పించారు,

## సన్న బియ్యంను ప్రారంభించిన కాంగ్రెస్ నేతలు

**ఖమ్మం కార్పొరేషన్ ఏప్రిల్ 4 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన చౌక దుకాణాల్లో సన్న బియ్యం కార్యక్రమాన్ని శుక్రవారం 25వ డివిజన్ లో కల 21వ షాపు నందు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు దాసరి పూర్ణ మాట్లాడుతూ,... ఉగాది కానుకగా మహిళలకు సన్న బియ్యం పథకాన్ని, ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని పేద ప్రజలందరూ కడుపు నింపుకునే విధంగా సన్న బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకొని , రేవంత్ రెడ్డి గారి సారధ్యంలోని రాష్ట్ర ప్రభుత్వం ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసింది అని అన్నారు. అదేవిధంగా ఇంతకుముందు చౌక దుకాణాల్లో ఇచ్చినటువంటి దొడ్డు బియ్యం ప్రజలందరూ వినియోగించుకోకుండా అక్రమ మార్గాలలో దళారులు అమ్ముకొని కోటీశ్వరులు అయ్యారని అన్నారు . డివిజన్ లోని ప్రతి తెల్ల రేషన్ కార్డు ఉన్న పేద ప్రజలు ఈ యొక్క సన్నబియాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరారు . పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం. ప్రభుత్వం నిర్ణయం పేదలకు గొప్ప వరం అని సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి నాగిసెట్టి రాధాకృష్ణ , మైనార్టీ నాయకులు కాజా, కందికొండ శ్రీను ,ఉపేందర్, కనకారావు ,సల్మాన్, కంబాల ప్రసాద్ ,మహిళలు అద్దంకి రమాదేవి, కంబాల అచ్యుత , లతీఫ్ బి, సైదాబీ,మంగమ్మ డీలర్ శిరం సురేష్, తదితరులు పాల్గొన్నారు



## బీసీల ఆధ్వర్యంలో భారీ అభినందన సభ....

**జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్**

**ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి, ఖమ్మం**

బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం దేశంలోనే చరిత్ర సృష్టించిందని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం పేర్కొన్నారు. త్వరలో ఖమ్మం జిల్లాలో భారీ బిసి అభినందన సభ ఏర్పాటు చేస్తున్నామని ఆ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు బీసీ మండల పట్టణ నియోజకవర్గస్థాయి నాయకులతో ఓబిసి జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పుచ్చకాయల వీరభద్రం మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల బీసీ నాయకుల పట్ల ఈ ప్రభుత్వం ఎంత ప్రాధాన్యతస్తుందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదింపజేసి పార్లమెంట్లో కూడా ఆమోదింప చేయాలని ఇక్కడ ఆమోదించిన పత్రాన్ని పార్లమెంటుకు పంపిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్‌రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు కి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, రాష్ట్ర మంత్రి మండలికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, టిపిసిసి ఉపాధ్యక్షులు నూతి సత్యనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావులు హాజరైనారు. బీసీలు తలెత్తుకు తిరిగేలాగా 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీరు బీసీ నాయకులుగా మేము హర్షిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుకున్నామన్నారు.

## స్మార్ట్ కిడ్జ్‌లో సంబురంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు






**జాతీయ సైన్స్, మ్యాథ్స్, రంగోత్సవ్ విజేతలకు బహుమతుల ప్రదానం**

**ఖమ్మం, విద్యా విభాగం ఏప్రిల్, ప్రభాతవార్త 4:**

స్థానిక స్మార్ట్ కిడ్జ పాఠశాలలో శుక్రవారం ఐదో తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలు సంబురంగా నిర్వహించారు. పాఠశాలలో ఐదవ తరగతి పూర్తిచేసిన విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందజేశారు. నర్సరీ తరగతి నుంచి 5వ తరగతి వరకు గత ఎనిమిది సంవత్సరాలుగా తమ పాఠశాలలో విద్యను అభ్యసించి ఐదవ సంపూర్ణ విద్యాభ్యాసాన్ని ముగించుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ ఉత్సవంలో సాంప్రదాయ సిద్ధంగా పట్టాలను అందించారు . ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మాట్లాడుతూ తమ పాఠశాల నిర్వహించిన దశాబ్ద కాలంలో విద్యార్థులకు బాల్య విద్యాభ్యాసాన్ని శతాబ్ది కాలం గుర్తుండేలా విద్యార్థులను ఆల్ రౌండర్లుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. తమ పాఠశాలలో నర్సరీలో చేరి ప్రస్తుతం ఐదవ తరగతి విద్యాభ్యాసాన్ని ముగించుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించడం వారికి చిరస్థాయిలో గుర్తుండేలా చేస్తున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం జాతీయ సైన్స్, మ్యాథ్స్ ఒలంపియాడులో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లను పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య అందజేశారు. .

## సొంత కుటుంబ సభ్యుల్లా ఆదరించాలి

### - ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందజేయాలి

### - మణుగూరు ప్రభుత్వ ఏరియా అస్పత్రి వైద్యులతో పినపాక ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్04 ః



పినపాక ఏజెన్సీలోని మారుమూల గ్రామాల నుంచి ప్రజలు వైద్యం కోసం అస్పత్రికి వస్తుంటారని వారందరినీ సొంత కుటుంబ సభ్యుల్లా చూసుకోవాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ప్రభుత్వ ఏరియా అస్పత్రిలో వైద్యులు, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో



నూతనంగా గైనకాలజిస్ట్-2, అనస్తాలజిస్ట్-2, పిల్లల వైద్యులు-1, జనరల్ ఫిజీషియన్-1, రేడియాలజిస్ట్-1 ఏడుగురు స్పెషలిస్టులను ప్రభుత్వం నియమించినట్లు, ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందజేసేందుకు అవసరమైన అన్నిరకాల చర్యలు చేపడుతున్నట్లు అస్పత్రికి కొత్తశోభను తీసుకొచ్చేవిధంగా కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు మొత్తం 13మంది మెరుగైన వైద్యసేవలందించడం కోసం వైద్యశాలలో అందుబాటులో ఉన్నారని ఆయన అన్నారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందజేయాలన్నారు. అస్పత్రిలో నార్మల్ కాన్పులు అయ్యేలా చూడాలన్నారు. ప్రజలకు వడదెబ్బపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు ఎవ్వరూ ప్రైవేట్ అస్పత్రులకు వెళ్లి డబ్బులు వృధా చేసుకోవద్దన్నారు. పినపాక నియోజకవర్గ ప్రజలు మణుగూరు ప్రభుత్వం ఏరియా ఆస్పత్రిలో వైద్యసేవలను వినియోగించుకోవాలని, ఆస్పత్రి అభివృద్ధికి వైద్యుల సంఖ్యను మరింత పెంచేందుకు కృషిచేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పీరినాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివసైదులు, కూచిపూడి బాబు, తరుణ్‌రెడ్డి, గాండ్ల సురేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.




## అపరేటర్ల పదోన్నతికి ప్రత్యేక ఇంటర్వ్యూలు

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్ 04ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2 బేస్‌వర్క్‌షాప్ నందు శుక్రవారం కొత్తగూడెం రీజియన్‌స్థాయిలో విధులు నిర్వహిస్తున్న సి-గ్రేడ్ ఈపీ ఆపరేటర్లకు బి-గ్రేడ్ ఈపీ ఆపరేటర్లుగా అతర్గత పదోన్నతులకు ప్రత్యేక ఇంటర్వ్యూలు నిర్వహించారు. కొత్తగూడెం రీజియన్ స్థాయిలో మూడు సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసిన సీ-గ్రేడ్ ఈపీఆపరేటర్లకు బి-గ్రేడ్ ఈపీ ఆపరేటర్లుగా పదోన్నతి కోసం మౌఖిక, ప్రాక్టికల్ టెస్టు నిర్వహించినట్లు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, ఎస్ఈ సుదర్శన్‌రెడ్డి, డీవైపీఎం(కార్పోరేట్) కృష్ణ, సీహెచ్.వెంకటేశ్వర్లు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్, డిప్యూటీ సూపరింటెండెంట్ గురుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణం కమనీయం..

### - వైభవంగా స్వామివారి కల్యాణం






ఎర్రుపాలెం, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో వసంత నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం అలివేలుమంగ, పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని అర్చకులు, వేదపండితులు వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని వకుళమాత కల్యాణ మండపం నందు అంగరంగవైభవంగా పచ్చని తోరణం నడుమ వేదమంత్రోచ్చరణల మధ్య స్వామివారు, అమ్మవార్ల ప్రాణిగ్రహణం గావించారు. శ్రీపురాణం రవికుమార్‌శర్మ బ్రహ్మోత్సవంలో దేవాలయ అర్చక స్వాములు శాస్త్రోక్తంగా కల్యాణ క్రతువును ఆద్యాంతం రక్తి కట్టేలా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్‌శర్మ ఆధ్వర్యంలో అర్చకులు విఘ్నేశ్వరపూజ, పుణ్యాహచవనం, వరపూజ, పాదప్రక్షాళన, మధుపర్కములు, యోక్తపూజ, మాంగల్యపూజ నిర్వహించి లోక నాయకునికి ముత్యాల తలంబ్రాలు అలివేలుమంగ, పద్మావతి అమ్మవార్ల శిరస్సున పోసుకున్న ఘట్టం భక్తులకు ఎంతో మధురానుభూతిని కలిగించింది. భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయం నుంచి తీసుకువచ్చిన ముత్యాల తలంబ్రాలను దేవస్థానం ఈవో కొత్తూరు జగన్మోహన్‌రావు దంపతులు స్వామివారికి సమర్పించారు. గ్రామపంచాయతీ తరపున ఆనవాయితీగా తెచ్చు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను స్పెషల్ ఆఫీసర్ పి.సుజిత, పంచాయతీ కార్యదర్శి గరికపాటి కుమార్ సమర్పించారు. అలాగే దాతలు తుళ్లూరు కోటేశ్వరరావు, నిర్మలాకుమారి దంపతులు స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించారు. వీరి ఆధ్వర్యంలోనే స్వామివారి తెప్పోత్సవం వార్షికముగా నిర్వహించారు. కల్యాణ మహోత్సవాన్ని భక్తులు వేలాదిగా హాజరై తిలకించారు. జమలాపురం, ఎర్రుపాలెం, మధిర, తిరువూరు, మైలవరం ప్రాంతాలకు చెందిన భక్తులు ఉచితంగా మంచినీరు, కుర్నవల్లి గ్రామానికి చెందిన శీలం వెంకట్రామిరెడ్డి వితరణతో మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం ఐదుగంటల నుంచి శ్రీవారు గ్రామసేవగా శేషవాహనంపై బయల్దేరి భక్తజన సందోహం మధ్య గ్రామ చెరువు నందు ఘనంగా తెప్పోత్సవంగా పిలవబడే ప్లవంగోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు వేలాదిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కొత్తూరు జగన్మోహన్‌రావు, వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, వకుళమాత కల్యాణమండపం నిర్మాణ దాత తుళ్లూరు కోటేశ్వరరావు, నిర్మలకుమారి దంపతులు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు, గరుడాలయ నిర్మాణదాత మూల్పూరి శ్రీనివాసరావు, దేవస్థానం ధార్మిక భవనం నిర్మాణదాత చిన్నం రామకోటయ్య, అర్చకులు, దేవస్థాన సిబ్బంది, సత్యసాయి సేవసమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.





## ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు

### - సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్

పినపాక ప్రభాత వార్త, ఏప్రిల్ 4 :

ట్రాఫిక్ అంతరాయం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇ బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ హెచ్చరించారు. ఇ బయ్యారం ఎక్స్ రోడ్ లో శుక్రవారం వాహనాల తనిఖీలు చేపట్టిన అయన రోడ్డు కు ఇరువైపులా ట్రాఫిక్ అంతరాయం కలిగే విధంగా నిలిపిన ఉన్న వాహనలకు ఆన్లైన్ చలానా విధించారు. అనంతరం అయన మాట్లాడుతూ నిత్యం వాహనాల రాకపోకలతో రద్దిగా ఉండే మణుగూరు ఏటూరునాగారం ప్రధాన రహదారి ఇ బయ్యారం అడ్డ రోడ్ లో వాహన రాకపోకలకు అంతరాయం కలిగేలా వాహనాలను రోడ్ కు ఇరువైపులా నిలపవద్దని హెచ్చరించారు.ప్రతి వాహనదారుడు ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత చర్యలు పాటించాలని సూచించారు.ఎవరైనా టాపిక్స్ అంతరాయం కలిగేలా ప్రవర్తిస్తే వాహనాలపై చలానా విధించడమే కాకుండా, కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రమాదాల నివారణకు దుకాణ యజమానులు సైతం సహకరించాలని ఆయన సూచించారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన జూపల్లి

అశ్వారావుపేట అర్బన్, ఏప్రిల్ 4 ప్రభాతవార్త:

అశ్వారావుపేటలో లబ్ధిదారులకు మంజూరి కాబడిన సిఎంఆర్ఎఫ్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదేశాల మేరకు శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్ ఆధ్వర్యంలో పేటలోని ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ చేసుకున్న వారికి మంజూరైన చెక్కులను వారి ఇళ్ళకు వెళ్ళి నేరుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి ప్రమోద్, నండ్రు రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## రబీ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**కల్లూరు, ఏప్రిల్ 04, ప్రభాతవార్త :**
పిఏసిఎస్ చిన్నకోరుకొండి సొసైటీ ఆధ్వర్యంలో రబీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం చిన్నకొరుకొండి సంఘ అధ్యక్షులు చావా వెంకటేశ్వరరావు ప్రారంభిచారు. కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ అధికారి రూపా, మధిర వ్యవసాయ అధికారి కనకం సాయి, పాలకవర్గ సభ్యులు వైస్ చైర్మన్ తోట కనకరావు ,ఇంటి శివకృష్ణ, కనకం సాంబశివరావు, కనమత రెడ్డి రమేష్ రెడ్డి, నామా మైసయ్య, చలువాది నరసింహారావు , మందడపు శ్రీలత , యాసా నాగేశ్వరరావు, పాటి రామారావు, జగదభి సీతారామరాజు, మోదుగు రాణెమ్మ, సంఘ కార్యదర్శి చప్పిడి యాలాద్రి , సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవము

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 4 – ప్రభాతవార్త:**



మండలం లోని హేమచంద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ ము శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథి గా పాల్గొన్న జిల్లా విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర చారి మాట్లాడుతూ... విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. సమాజ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే ఉందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతో పాటు వినయం, విధేయత, సంస్కారం, మానవతా విలువలను కూడా



నేర్పించాలన్నారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి విద్యనభ్యసించి తమ తల్లిదండ్రులకు తమ ప్రాంతానికి మంచి పేరు తీసు కురావాలన్నారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించా లని, క్రీడల్లో రాణించడం వల్ల విద్య ఉద్యోగాల్లో వారికి మొదటి ప్రాధాన్యం లభిస్తుందన్నారు.అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమం లు అందరిని ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారి పి కృష్ణయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ శ్రీనివాస్, గ్రామ పెద్దలు కల్లోజి శ్రీనివాస్, గొట్టిపాటి వెంకటేశ్వర రావు, చావల పురుషోత్తం, చంద్రగిరి హరికృష్ణ,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నవమి సందర్భంగా వైద్య సేవల కోసం 18 కేంద్రాలు ఏర్పాటు

### - డీఎంహెచ్ఓ భాస్కర్ నాయక్

**కొత్తగూడెం, ఏప్రిల్ 4 – ప్రభాతవార్త:**



శ్రీరామనవమి సందర్భంగా భక్తులకు వైద్య సేవలు అందించడానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో 18 ప్రాథమిక చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు డీఎంహెచ్ఓ భాస్కర్‌నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో వైద్య సేవలు అందించడానికి 50 మంది వైద్యులు, 217 మంది పారా మెడికల్ సిబ్బంది ఉంటారని అన్నారు. ఈ సేవలు ఈ నెల 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు కొనసాగుతాయని, భక్తులకు అత్యవసరాల కోసం 5 అంబులెన్సు లను కూడా అందుబాటులో ఉంచామని, 24 డివిజన్లకు సీపీఆర్ క్వాలిఫైడ్ ఎంఎల్‌హెచ్‌పీలను నియమించడం జరిగిందని, అదే విధంగా అత్యవసరాలకు ఏరియా హాస్పిటల్‌లో 50 బెడ్స్, ప్రతీ ప్రైవేట్ నర్సింగ్ హోంలలో 5 బెడ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. అన్ని రకాల బ్లడ్ గ్రూపులను అందుబాటులో ఉంచామన్నారు.

## ఏడో తరగతి విద్యార్థులకు వీడ్కోలు

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 4 – ప్రభాతవార్త:**



ట్రైబల్ వెల్ఫేర్ యూపీఎస్ పృథ్వీరాజ్ నగర్ లక్ష్మీదేవిపల్లి మండలం పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు అనసూయ ఆధ్వర్యంలో 7వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుక ఘనంగా జరుపుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఏహెచ్ఎస్ సర్వరం పే సెంటర్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ విద్యార్థులకు సందేశం ఇస్తూ విద్య ద్వారా మాత్రమే మన జీవితాలు మారుతాయని, గొప్ప వ్యక్తులుగా నిర్మితమవుతారని,విజయానికి మొదటి మెట్టు క్రమశిక్షణ, పట్టుదల,కృషి అని చెబుతూ,,,విద్యార్థుల తల్లిదండ్రులకు సూచన చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం విద్య బోధన అద్భుతంగా ఉందని అన్నారు. ఐటీడీఏ పీవో ఉద్దీపకం అనే మెటీరియల్ ప్రభుత్వ గిరిజన పాఠశాలలకు అందించడం వలన ఆంగ్లం,గణితంలో విద్యార్థులు పట్టు సాధించారని, ఈ కార్యక్రమంలో భాగంగా 1వ తరగతి విద్యార్థులు చేసిన ప్రభుత్వ పాఠశాల గొప్పతనం అనే నాటికను చూసి అద్భుతంగా ఉందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సీఆర్‌పీ రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## షాప్ నెంబర్ 2 నందు సన్న బియ్యం పంపిణి

**కల్లూరు, ఏప్రిల్ 04, ప్రభాతవార్త:**
కల్లూరు మేజర్ గ్రామపంచాయతి షాప్ నెంబర్ 2 నందు శుక్రవారం సన్న బియ్యం పంపిణి కార్యక్రమం ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా పెద్ద బోయిన శ్రీనివాసరావు, ఎస్.కె.తురాబ్ అలీ, ఎస్.కె.ఉస్మాన్, యూసుఫ్, రాజేష్, కల్లూరు మండలం యువజన అధ్యక్షుడు ఆళ్లకుంట నరసింహారావు, షాప్ నెంబర్ 2,డీలర్ ఉబ్బన ప్రభాకర్ రావు, కల్లూరు అధికారులు మరియు స్థానిక కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.






**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## వీడియో కాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యే కోరం

**ఇల్లందు టౌన్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ గురించి శుక్రవారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నం బియ్యం అందజేయడం వల్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. సన్న బియ్యం అందజేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పేదలు ధన్యవాదాలు తెలుపుతున్నారన్నారు.

## కోల్ ఇండియా నిర్ణయాలు కాంట్రాక్టు కార్మికులకు అమలు చేయాలి

**ఇల్లెందు అర్బన్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**



ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్, టీయుసిఐ అనుబంధం రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుడు ఏదైనా కారణాలతో గైర్హాజరు అయితే రోజుకు 300 రూపాయలు పెనాల్టీ విధిస్తూ గతంలో ఇచ్చిన సర్క్యులర్ను సవరించిన సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ధన్యవాదాలు తెలియజేశారు. సింగరేణిలో నో వర్క్ నో పే నిబంధనను వందకు వందశాతం అమలు చేయాలని సింగరేణి యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు.బొగ్గు ఉద్యోగులు మరియు అధికారుల డ్రెస్ కోడ్ నిర్ణయించడానికి ఏర్పడిన కమిటీ సమావేశం ఏప్రిల్ 2వ తేదీ బుధవారం ఢిల్లీలో నీ, స్కోప్ కాంప్లెక్స్ జరిగిందన్నారు. జనరల్ అసిస్టెంట్ నుండి చైర్మన్ కోల్ ఇండియా వరకు ఒకే డ్రెస్ ఒకే రంగు ఉండాలని నిర్ణయం జరిగిందన్నారు. డ్రెస్ షూలు సంవత్సరానికి ఒకసారి 10,500 రూపాయలు వాషింగ్ అలవెన్స్ 185/రూపాయలు చెల్లించడానికి యాజమాన్యం అంగీకరించిందన్నారు. నిర్ణయాన్ని డ్రెస్ షూ వాషింగ్ అలవెన్స్, సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కూడా వర్తింపజేయాలని కోరారు. 2017లో వేతనాలు పెరిగాయని ఇంతవరకు వేతనాలు పెరగకపోవడం బాధాకరమని 16 నెలల కాంగ్రెస్ ప్రజా పాలనలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెరుగుదలకై కార్మికులు ఎదురుచూస్తున్నారని కార్మికుల వేతనాలు పెంచితే రాష్ట్ర ప్రభుత్వం ఖజానాపై భారం పడదని సింగరేణి యాజమాన్యమే చెల్లిస్తుందని వారన్నారు. తక్షణమే వేతనాల పెరుగుదలపై సింగరేణి యాజమాన్యం ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచాలని కోరారు.

## గుండెపోటుతో హెచ్ఎం మృతి

**ఇల్లందు అర్బన్, ఏప్రిల్ 4, ప్రభాతవార్త:**



ఇల్లెందు 21 ఫీట్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ఆవుదుర్తి యాదమ్మ గుండెపోటుతో మరణించారు. ఆమె భౌతికాయాన్ని టి పి టి ఎఫ్ జిల్లా కౌన్సిలర్ సిహెచ్ రమేష్ , జిల్లా కార్యదర్శి జి భాగ్య రావు , జిల్లా కన్వీనర్ జె సరళ ,ఇల్లందు మండల విద్యాశాఖ అధికారి స్వామి, సుభాష్ నగర్ హై స్కూల్ హెచ్ఎం ఉమా శంకర్ , ఇల్లందు మండల అధ్యక్షులు బి వెంకట్రావు ప్రధాన కార్యదర్శి పి సర్వేశ్వరరావు, జి దుర్గాప్రసాద్, మాజీ జిల్లా కార్యదర్శి బి బాలు , డి బి కే పూర్ణిమ , బి శివ గారు డిఈశ్వర్, ఎల్ కిషన్, కె లక్ష్మీనారాయణ, వి రమేష్, ఇమ్మాన్యేల్, బి శివ, డిబికె పూర్ణిమ, టి రాధా,, దేవిలాల్, అరుణ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబానికి ఆత్మస్థైర్యం కలగాలని కోరుకున్నారు.

## నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త):**



నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా లెట్రసీ ఇండియా ట్రస్ట్ ద్వారా లార్న్ సంస్థ వయోజన విద్య కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని సంస్థ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాల నుండి వచ్చిన మహిళలకు శిక్షణ పొందిన టీచర్స్ ద్వారా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ ఉపాధ్యాయిని బి అమృత కుమారి మాట్లాడుతూ ఇంటికి దీపం ఇల్లాలు, ఆడవారి చదువు అందరికి క్షేమకరమని చదువుయొక్క ప్రాముఖ్యతను తెలిపారు. ఇదిలా ఉండగా ట్రస్ట్ ద్వారా నిరక్షరాస్యులకు పలకలు, పుస్తకాలు, బోర్డులు, చార్జింగ్ లైట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు డేవిడ్ రాజు, ప్రాజెక్ట్ ఆఫీసర్ సిహెచ్ రత్నకుమార్, ఎం నరేష్, టీచర్లు జయరాజ్, ఎస్ భావన తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రామ విగ్రహ ప్రతిష్ఠ వేడుకలో తుమ్మల, జారె

**దమ్మపేట, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త):**



మండల పరిధిలోని గొర్రెగుట్ట గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయంలో స్వామివార్ల విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ ప్రతిష్ఠ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణలు పాల్గొన్నారు. కాగా వారిని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతించారు. స్వామివారిని దర్శించుకున్న తుమ్మల ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారిని కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసి పైడి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు కాసాని నాగప్రసాద్, అచ్యుతరావు, ఎర్ర వసంతరావు, మాజీ సర్పంచ్ శుశీల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీప్రియ రంజన్‌న్ కలిసిన తుమ్మల యుగంధర్

**దమ్మపేట, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త):**



దేశ రాజధాని ఢిల్లీలో భారతదేశ వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీప్రియ రంజన్‌ను తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ కలవడం జరిగింది. శుక్రవారం జాయింట్ సెక్రటరీని మర్యాదపూర్వకంగా కలిసిన యుగంధర్ పంటల యొక్క నూతన విధానాలను, రైతుల సంక్షేమం కోసం తీసుకోవాల్సిన విధానాలపై చర్చలు జరిపారు.

## నేడు మండలంలో ఎమ్మెల్యే జారె పర్యటన

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త):**



స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నేడు అనగా శనివారం అశ్వారావుపేట మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి ఒ ప్రకటనలో తెలిపారు. అశ్వారావుపేట మండలంలోని ఎస్సీ సబ్ ప్లాన్ కింద రూ.1.82కోట్ల నిధులతో అమ్మతాపురం ఎస్సీ కాలనీ, నారంవారిగూడెం ఎస్సీ కాలనీ, తిరుమలకుంట ఎస్సీ కాలనీ, కొత్త మామిళ్ళవారిగూడెం ఎస్సీ కాలనీ, వినాయకపురం ఎస్సీ కాలనీ, కోయరంగాపురం ఐటిడిఎ బ్రిడ్జి, నారాయణపురం ఎస్సీ కాలనీలో పలు అభివృద్ధి పనులను చేపట్టనున్నట్లు తెలిపారు. కావున మండలంలోని అధికారులు, నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే పర్యటనకు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## అంబేద్కర్, కొమరం భీమ్ విగ్రహాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**దమ్మపేట, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త):**

మండలంలోని మండలపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో దాతల సహకారంతో నూతనంగా నిర్మించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్, కొమరం భీమ్ విగ్రహాలను అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శుక్రవారం ప్రారంభించారు. అదే విధంగా నెలరోజుల క్రితం పాఠశాలను సందర్శించిన క్రమంలో విద్యార్థులకు నీటి సమస్యను గుర్తించిన జారె బోరు, మోటార్ మంజూరి చేయించి నీటి సమస్య లేకుండా చేస్తానని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం పాఠశాలలో నిర్మించిన బోరును స్విచ్ఆన్ చేసి ఎమ్మెల్యే జారె ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాజ్యాంగ నిర్మాణంలో అంబేద్కర్ చేసిన కృషి, ఆదివాసీ హక్కుల సాధనలో కొమరం భీమ్ చేసిన కృషిని కొనియాడుతూ వారి గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు పరీక్షలు ముగిసిన తరువాత అలసత్వం వహించకుండా ఇంటివద్ద చదువుతూనే వృత్తివిద్యకోర్సులపై దృష్టిసారించాలని అన్నారు. సరదాకోసం చెరువులు, కుంటల వద్దకు వెళ్ళి ప్రాణాలమీదకు తెచ్చుకోవద్దని ఇదే క్రమంలో తల్లిదండ్రులు కూడా పిల్లలపై నిఘా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ విశ్వనాథ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, పిఇటి గోపాల్, ఉషారాణి, శ్రీనివాసరావు, నాయకులు పర్వతనేని ప్రసాద్, యుగంధర్, వెంకటేశ్వరావు, శ్రీధర్, రాంబాబు, పాషా, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# అశ్వారావుపేట వార్త

## నేడు విద్యుత్ అంతరాయం

**దమ్మపేట, ఏజెన్సీ, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త):**

మండల పరిధిలోని మల్కారం సబ్ స్టేషన్ పరిధిలోని 33/11 కెవి మరమ్మతులు కారణంగా మల్కారం సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న వినియోగదారులకు 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించగలరని శాఖ ఏఈ తెలియజేశారు.

## విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు

**దమ్మపేట,ఏజెన్సీ ఏప్రిల్ 4 (ప్రభాతవార్త):**



మండల పరిధిలోని గొర్రెగుట్ట గ్రామంలో కోదండ రామాలయంలో శ్రీ సీతారామాంజనేయ స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం లో దమ్మపేట మాజీ సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరరావు, అశ్వారావుపేట బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు సోయం వీరభద్రం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ వారు బిఆర్ఎస్ నాయకులను శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల గుర్తింపు సర్వే విజయవంతం చేయాలి

**అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త):**



సిపిఎం ఆధ్వర్యంలో గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలగుర్తింపుపై చేపట్టే సర్వేలో ప్రతీ కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సుందరయ్యభవన్‌లో జరిగిన పార్టీ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 8,14 తేదీల్లో పూలే వర్ధంతి, అంబేద్కర్ జయంతులను పెద్ద ఎత్తున నిర్వహించాలని అన్నారు. గ్రామాల వారీగా స్థానిక సమస్యలు గుర్తించి సర్వేరూపంలో పొందుపరచాలని వాటి పరిష్కారానికై మండల, జిల్లా కేంద్రాల్లో పేదలను సమీకరించి ధర్నాలు, ఆందోళనలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటి సభ్యులు బి చిరంజీవి, సోడెం ప్రసాద్, తగరం నిర్మల, ముళ్ళగిరి గంగరాజు, వెంకటేశ్వర్రావు, కారం సూరిబాబు, నాగేశ్వర్రావు, భద్రం తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# పల్లెల్లో కనిపించని ప్రత్యేక అధికారులు

**- గ్రామాల్లో అస్తవ్యస్థంగా పారిశుద్ధ్యం**

**- ప్రత్యేక అధికారులు ఉన్నారా?**

**వైరారూరల్,ఏప్రిల్04,ప్రభాతవార్త:**

వైరా మండలంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పదవీకాలం ముగిసిన తర్వాత మండలంలోని పలు గ్రామపంచాయతీలకు ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. వైరా మండలంలో గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారులు పర్యటించిన సందర్భాలు కనిపించడం లేదు. ప్రతి గ్రామపంచాయతీకి ఒక ప్రత్యేక అధికారి ఉన్నాడా లేదా అనేది కూడా ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఎందుకంటే ప్రత్యేక అధికారులు ఉంటే గ్రామాల్లో ఎందుకు పర్యటించడం లేదు. ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు తీసుకున్న తర్వాత ఏ అధికారి ఏ గ్రామపంచాయతీలో ఎన్ని రోజులు పర్యటించి గ్రామంలోని సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారు. ఏ సమస్యలను పరిష్కరించారు. గ్రామపంచాయతీలో ఉన్న సమస్యలను పరిష్కరించడంలో ప్రత్యేక అధికారులు విఫలమయ్యారని చెప్పవచ్చును. ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలు, సెమీ



ఇంటిగ్రేటెడ్, షెడ్లు, వైకుంఠదామాలు పట్ల అధికారుల పర్యవేక్షణ లోపం కనపబడుతుంది. పంచాయతీకి ప్రత్యేక అధికారిని నియమించారు. అంటే ఆ అధికారి ఆ గ్రామపంచాయతీపై ఏ విధమైన పనితీరు చూపించాలి. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు జోక్యం చేసుకొని వైరా మండలంలోని గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారులు పాలన ఉందా లేదా అనే దానిపై చర్యలు చేపట్టాలి. ఒకవేళ ఉంటే ఆ ప్రత్యేక అధికారులు ఎందుకు రావడం లేనని దానిపై అధికారులు జోక్యం చేసుకొని గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

# విజయవంతంగా బహిరంగ సజీవ సిలువ మార్గం

**- సిలువను మోసిన విచారణ గురువులు వినయ్**

**- కామేపల్లి ఆర్సిఎం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు, అన్నదానం**

**కామేపల్లి,ఏప్రిల్ 4 ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన కామేపల్లి లో బహిరంగ సజీవ సిలువ మార్గం కార్యక్రమాన్ని శుక్రవారం విజయవంతంగా నిర్వహించారు.ఆర్.సి.యం చర్చి సంఘస్తులు విచారణ గురువులు రెవ.రెండ్ వినయ్ నేతృత్వంలో పంతులు శీలపాక వీరభద్రం సారధ్యంలో నిర్వహించారు.ఉపవాస దినాలలో భాగంగా గుడ్ ఫ్రైడే రాకను పురస్కరించుకొని జీ సస్ సిలువ మార్గము నిర్వ హించారు.మానవాళి పాప విమోచనకై తన 33వ సంవత్సరం శిలువపై జీసస్ సజీవ మరణం పొందడంను పురస్క రించుకొని అత్యంత భక్తిశ్రద్ధల తో కన్నీళ్ల పర్యంతంతో 12 స్థా వరాల మీదుగా గ్రామ పురవీ ధుల్లో ప్రదర్శన నిర్వహిస్తూ సిలువ మార్గం నిర్వహించటం జరిగింది.చర్చిలో ప్రత్యేక ప్రార్థ నలు నిర్వహించిన అనంతరం విచారణ గురువులు వినయ్ సిలువను మోసి సిలువ మా ర్గంను ప్రారంభించారు.క్రైస్తవ సోదరులు ఉపవాసాలతో భాగస్వాములు కావడం జరిగింది.జీసస్ సందేశానికి అనుగుణంగా క్రైస్తవ సోద రులు నడుచుకోవాలని,స త్ప్రవర్తనతో ఆదర్శవంతమైన జీవనాన్ని గడపాలని ఈ సందర్భంగా ఫాదర్ వినయ్ కోరారు.ఫాదర్ కార్తీక్,పంతులు శీలపాక వీరభద్రం,ఎంపీడీవో జీ.రవీందర్, ఎంపీవో పి.ప్రభా కర్ రెడ్డి, మండల పరిషత్ సూ పరిండెంట్ టి.నరేందర్, మండ ల పరిషత్ సిబ్బంది, పాల్గొన్నా రు.చిప్పలపల్లి పుల్లయ్య, చి ప్పలపల్లి నాగలక్ష్మి, శీలపాక





సునీత, ఎం.మానస, కే. ప్రి యాంక, బి.ప్రమీల ఈ సంద ర్భంగా జీసస్ గీతాలను ఆలపించారు.చిలుముల బిక్షం మంగమ్మ దంపతుల జ్ఞాపకా ర్థం వారి కుమారులు చినుముల శ్రీనివాస్ లక్ష్మి, చిలుముల సర్వయ్య మంజు ల,చిలుముల రమేష్ ఉపేంద్ర మ్మ, కుటుంబ సభ్యులు అన్న దాన కార్యక్రమం నిర్వహించా రు.విజయవంతంగా నిర్వహిం చిన బహిరంగ సజీవ శిలువ మార్గం కార్యక్రమంలో శీలపాక శేషయ్య, మార్కపుడి రాంబా బు, చిప్పలపల్లి మార్కు,మా గంటి బిక్షం, ఇలవరపు నిరీష, శీలపాక సత్యవతి,ఎం.కుమా రి, చిప్పలపల్లి కీర్తి, సిహెచ్ రీనా,బుట్టి ప్రభాకర్, చిప్పలపల్లి ఏసు పాదం, చి లుముల శ్రీకాంత్, వీరమ్మ, కారేపల్లి, గాంధీనగర్ ఆర్ సి ఎం చర్చి సంఘస్తులు, రత్త య్య, నాగభూషణం, డేవిడ్ రాజ్, రాంబాబు, బాలు, ఆంగోత్ బిచ్చు, సింగరేణి నిర్మల స్కూల్ సిస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్థలాల పరిశీలన

**వైరా,ఏప్రిల్04,ప్రభాతవార్త:**



వైరాలో నిర్మించే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణానికి కావాల్సిన స్థలాలను శుక్రవారం ఖమ్మం కలెక్టర్ ముజామ్మిల్‌ఖాన్ ఆర్‌డివో నరసరావుతో కలిసి పరిశీలించారు. కెవిసిఎం కళాశాల స్థలం గురుకుల పాఠశాల స్థలం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా తెలంగాణ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రామాను విద్యార్థుల చదువులు గురించి అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి పరీక్షలు ఏ విధంగా వ్రాశారు. గతంలో ఏ విధంగా రిజల్ట్ వచ్చిందని అడిగారు. తెలంగాణ ప్రభుత్వం ఖమ్మం జిల్లాలో ఐదు నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టనుందని దానిలో భాగంగా వైరా నియోజకవర్గ కేంద్రంలో నిర్మాణాలకి కావాల్సిన స్థలాలను పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆర్‌ఐలు, పలు రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా భారీ వర్షం

**- ప్రవహించిన బుగ్గ వాగు**

**కారేపల్లి ఏప్రిల్ 4 ప్రభాతవార్త :**



గత కొన్ని రోజులుగా భారీ ఉష్ణోగ్రతలు నమోదైన క్రమంలో సింగరేణి మండల వ్యాప్తంగా గురువారం రాత్రి కురిసిన భారీ వర్షంతో ప్రజల ఉపశమనం పొందారు. పేరుపల్లి మాదారం గ్రామాల మధ్య గల బుగ్గ వాగు చుక్క నీరు లేకుండా గా ఉన్న క్రమంలో ఇల్లందు ప్రాంతంలో పడిన వర్షం కారణంగా వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. ఈదురు గాలులు పిడుగులు పడడంతో పలు గ్రామాల్లో చెట్ల కొమ్మలు ఇంటి పై కప్పు రేకులు లేచిపోయాయి. కాగా పలు ప్రాంతాల్లో రైతులు కలాల్లో ఆరబోసిన మిర్చి మొక్కజొన్న పంటలు కొంతమేర తడిసి ముద్దయ్యాయి. ఈ సంవత్సరం మిర్చి పండించిన రైతులు గిట్టుబాటు ధర లేక పెట్టిన పెట్టుబడులు వచ్చే అవకాశాలు లేవని దిగాలగున్న సమయంలో ఈ అకాల వర్షాలు రైతులకు కంట కన్నీరు తెప్పించాయి. ఇకపోతే మొక్కజొన్న రైతుల పరిస్థితి దయనీయంగా మారింది . పలు చేనుల్లో ఆరబోసిన కంకులు మొక్కజొన్న గింజలు తడిసి ముద్దయ్యాయి.

# సొసైటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు

**కారేపల్లి ఏప్రిల్ 4 ప్రభాతవార్త:**



కారేపల్లి సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం, మొక్కజొన్న ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు సొసైటీ అధ్యక్షులు దుగ్గినేని శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మద్దతు కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. కారేపల్లి మండలంలో సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలుకు విశ్వనాధపల్లి, సీతారాంపురం కేంద్రాలను ఏర్పాటు చేయటం జరుగుతుందని, మొక్కజన్న కొనుగోలుకు మాధారం కేంద్రాన్ని ప్రారంభించటం జరుగుతుందన్నారు. వరి సన్నరకం క్వింటా రూ. 2320, మొక్కజన్న క్వింటా రూ. 2225 లను కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు

# అకాల వర్షానికి తడిసిన మొక్కజొన్నలు

**వైరా,ఏప్రిల్04,ప్రభాతవార్త:**



వైరాలోని గురువారం రాత్రి కురిసిన వర్షానికి మొక్కజొన్నలు తడిసిపోయాయి. వైరా వ్యవసాయ మార్కెట్‌యార్డ్ నందు ఆరబోసిన మొక్కజొన్నలు ఒక్కసారిగా వర్షం రావడంతో పరదాలు లేనిచోట్ల తడిసాయి. అదేవిధంగా మండలంలోని పలు ప్రాంతాల్లో ఎండబోసిన మొక్కజొన్నలు వర్షానికి తడిసాయి. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.



# రేజర్లలో ఎమ్మెల్యేకు బ్రహ్మ రథం పట్టిన గ్రామస్తులు..

## - అభివృద్ధిలో మోడల్ గ్రామంగా తీర్చిదిద్దిన ఎమ్మెల్యే..

## - హాజరైన డిసిసి చైర్మన్, టీజీ టీఎస్ చైర్మన్, గిడ్డంగుల చైర్మన్...



**సత్తుపల్లి ఏప్రిల్ 4 ప్రభాతవార్త:**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు చేసిన వాగ్దానం మేరకు ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ మట్ట రాగమయి దయానంద 15 నెలల లోపు లోనే మండలంలోని రేజర్ల గ్రామాన్ని నియోజకవర్గంలోనే అభివృద్ధిలో మోడల్ గ్రామంగా తీర్చిదిద్దిన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయ్ కుమార్ లకు శుక్రవారం గ్రామస్తులు అభినందన సభ ఏర్పాటు చేశారు. గ్రామ కాంగ్రెస్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బిఎంఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఏర్పాటుచేసిన ఈ కృతజ్ఞత సభకు గ్రామ నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున బ్రహ్మ రథం పట్టారు. గ్రామంలోకి చేరుకున్న ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు ఖమ్మం డిసిసి అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల్ నాగేశ్వరరావు టీజీ టీఎస్ చైర్మన్ సతీష్ కుమార్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద విజయ్ కుమార్ ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబులు ఓపెన్ టాప్ జీవుపై రాగా పెద్ద ఎత్తున గ్రామస్తులు టపాసులు పేల్చుకుంటూ డీజే పాటలతో ఆనందోత్స వాల మధ్య గ్రామంలో ర్యాలీగా నిర్వహించే సభ వేదిక వద్దకు వారిని తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాసు కాంగ్రెస్ ప్రముఖులు గాదె చెన్నారావు మానుకోట ప్రసాద్ ఏఎంసీ డైరెక్టర్ అంజయ్య దామోదర్ రెడ్డి జక్కుల ప్రభాకర్ రావు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏడాదిలో ఐదు కోట్లు హెచ్చించాం...

## - రేజర్ల గ్రామంలో అన్ని సిసి రోడ్లు చేశాం...

## - ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి..

## - అభినందన సభలో ఎమ్మెల్యే...




**సత్తుపల్లి ఏప్రిల్ 4 ప్రభాతవార్త :**
ఎన్నికల ముందు చేసిన వాగ్దానాల్లో భాగంగా రేజర్ల గ్రామంలో 15 నెలల కాలంలోనే ఐదు కోట్ల రూపాయలు విలువైన పనులు చేసి నియోజకవర్గంలోనే అభివృద్ధిలో గ్రామాన్ని అగ్రస్థానంలో నిలిపానని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు అన్నారు. సత్తుపల్లి మండలం రేజర్ల గ్రామంలో గ్రామ కాంగ్రెస్ ప్రముఖులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బిఎంఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఏర్పాటుచేసిన అభినందన సభలో హాజరై పై విధంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఎన్నికల ముందు గ్రామస్తులు తనను అక్కున చేర్చుకొని గెలుపు కోసం తీవ్రంగా కృషి చేశారని వారికి ఇచ్చిన మాట ప్రకారం 10 ఏళ్ల కాలంలో జరగని అభివృద్ధి ఏడాది కాలంలోనే గ్రామంలో మట్టి రోడ్లో అన్ని సిసి రోడ్లుగా చేసామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. రానున్న కాలంలో గ్రామం అభివృద్ధి కోసం నా సాయి శక్తుల కృషి చేసి నియోజకవర్గంలోనే అభివృద్ధిలో మోడల్ గ్రామంగా తీర్చిదిద్దుతానని ఈ సందర్భంగా ఆమె అన్నారు. సింగరేణి సహాయ సహకారాలతో రేజర్ల గ్రామంలో 136 సోలార్ లైట్లు 175 సోలార్ పంప్ సెట్లు వేయటం జరిగిందని ఆమె అన్నారు. గ్రామాన్ని దత్తత తీసుకొని అన్ని రంగాల్లోఅభివృద్ధి చేస్తానని ఆమె అన్నారు. గ్రామ నాయకులు సుబ్బారెడ్డి చెప్పినట్లుగా గ్రామంలోని సన్నా చిన్నకారు రైతులకు గతంలో సింగరేణి వాళ్ళ నష్టపోయినటువంటి రైతులకి నష్టపరిహారం అందేలాగా అలాగే గ్రామంలోని ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు అందరికీ ఇచ్చేలాగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి ప్రజలకు హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుందని ఇవన్నీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే రాగమయి కోరారు. 15 నెలల కాలంలోనే ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు సత్తుపల్లి నియోజకవర్గానికి 800 కోట్ల రూపాయలు తీసుకొచ్చి అభివృద్ధి చేసిన ఘనత ఆమెకే దక్కుతుందని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు. కష్టకాలంలో మా కుటుంబాన్ని తోడు నీడగా ఉంటూ మమ్మల్ని ఎన్నికల్లో గెలిపించిన ఈ రేజర్ల గ్రామాన్ని రానున్న కాలంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టాదయానంద విజయకుమార్ అన్నారు. జిల్లా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గ్రామ ప్రముఖులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు ప్రముఖులు మాట్లాడిన వారిలో ఉన్నారు. అనంతరం గ్రామ ప్రముఖులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ లకు గ్రామస్తులు గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జేవిఆర్ పిఓ ఎన్విఆర్ ప్రహ్లాద్ సీఐటీ కిరణ్ ఎస్ఐ హరిత జిల్లా బిసి సంఘం అధ్యక్షులు నారాయణ వరపుశ్రీనివాసు గాదె చెన్నారావు తోట సుజలా రాణి మందపాటి పద్మావతి జ్యోతి దామోదర్ రెడ్డి జక్కుల ప్రభాకర్ ఖలీల్ మానుకోట ప్రసాదు గ్రామ ప్రముఖులు తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.



# ప్రతీ రేషన్ షాప్‌లో ప్రధానమంత్రి ఫొటో పెట్టాలి

**పెనుబల్లి, ఏప్రిల్ 04, ప్రభాతవార్త :**



భారతీయ జనతా పార్టీ పెనుబల్లి మండల శాఖ మండల అధ్యక్షులు బొర్రా నరసింహారావు ఆధ్వర్యంలో శుక్రవారం పెనుబల్లి తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ప్రతీ పౌరుడికి గరీబ్ కళ్యాణ్ యోజన పథకం ద్వారా ఉచితంగా ఇచ్చే ప్రతీ రేషన్ షాప్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫొటోని పెట్టాలని, ప్రతి నెల ఉచితంగా ఇచ్చే రేషన్ బియ్యం వివరాలను బిల్లుల ద్వారా ప్రతి లబ్దిదారునికి తెలియజేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి ప్రతినిధి పడిగల మధుసూదన్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు పేర్ల మహేష్, కోటా సుధాకర్, నాగ ముత్యం తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణి ప్రారంభించిన ఎస్ఎంసి చైర్మన్ భాగం నీరజ

**కల్లూరు, ఏప్రిల్ 04, ప్రభాతవార్త:**



కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ రేషన్ డీలర్ సిరసాని సుజాత శ్రీనివాస్ శుక్రవారం షాపు నందు సన్న బియ్యాన్ని ప్రారంభించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజలకు సన్నబియ్యంను ఇవ్వడం తెలంగాణ ప్రజలు అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్ద బోయిన నరసింహారావు, కిష్టంశెట్టి కొండలు, బందెల రాధాకృష్ణమూర్తి, మాడిశెట్టి శ్రీను, రంగు లక్ష్మణరావు, జక్కు కృష్ణయ్య, తాండు రాములు, జక్కు కృష్ణయ్య, పెద్ద బోయిన వెంకటేశ్వరరావు మొదలగు వారు పాల్గొన్నారు.




# ఈతలకు వెళుతున్నారా.. జాగ్రత్త..

## - కనిపెట్టాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే...

## - ఎస్ఐడి.హరిత



**కల్లూరు, ఏప్రిల్ 04, ప్రభాతవార్త :**
వేసవి తాపం తో ఆగలేక కొందరు కాలువలు, బావులు, కుంటలు, చెరువులలో ఈతకు వెళుతున్న సంఘటనలు చాలా ఉన్నాయి. ఆ విధంగా వెళుతున్న తరుణంలో ఈతరాక ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు అనేకం ఉన్నాయని, అందువలన జాగ్రత్త తీసుకోవాలని స్టేషన్ హౌస్ ఆఫీసర్ డి.హరిత తెలిపారు. ఈ సంవత్సరం ఏప్రిల్ మొదటి వారం నుంచి ఎండలు మండుతున్న తరుణంలో అదే విధంగా ఎన్ ఎస్ పి కాలువ నీరు నిరంతరం పారుతున్న తరుణంలో బావులు, కుంటలు, చెరువులు నిండుకుండలా ఉండటం వలన వాటిలోకి కొంతమంది వేసవి తాపం తీర్చుకొనుటకై ఈతకు వెళుతున్నారని, అలా వెళ్లటం వలన కొంతమంది ఈతరాక నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోవడానికి చాలా అవకాశాలు ఉన్నాయని, అందువలన పెద్దలు పిల్లలను ఈతకు వెళ్లకుండా ఇంట్లోనే ఉంచి వారిని రక్షించుకోవాలని తెలిపారు. మునుపటిలా కాకుండా ప్రస్తుతం వేసవి కాలంలోనూ చెరువులు, కుంటలు, బావులు నీటితో నిండుకుండల్లా మారాయి. దీంతో పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా పిల్లలు, యువకులు వాటివైపు పరుగులు పెడుతున్నారు. ఈతలు కొడుతూ కేరింతలు కొడుతున్నారు. వేసవి తాపం తీర్చుకోవడానికి కొందరు, ఈత నేర్చుకోవడానికి మరి కొందరు, సరదాగా గడిపేందుకు ఇంకొందరు.. నీళ్లలో దూకి తమ ఈత ముచ్చట తీర్చుకుంటున్నారు. ఇక పాఠశాలలకు సెలవులు ప్రకటించిన తర్వాతనైతే విద్యార్థుల ఆటపాటల్లో ఈత ఓ భాగమైపోయింది. అయితే, కొన్ని సందర్భాల్లో ఈత విహారం విషాదానికి దారి తీస్తున్నది. వినోదాన్ని పంచిన ఆ నీరే.. చీకట్లోకి నెట్టివేస్తున్నది. నీటిలో చేపపిల్లలా ఈదుతూ గెంతులేసిన పిల్లలు.. అదే నీటిపై విగత జీవులుగా తేలియాడాల్సి వస్తున్నది. ఎన్నో ఆశలు పెట్టుకున్న వారి తల్లితండ్రులకు గర్భశోకాన్ని మిగులుస్తున్నారు. నీటి విషయంలో అవగాహన లేకపోవడం తోటి వారు ఈత కొడుతుండగా ఉత్సాహాన్ని ఆపుకోలేక, ఈత రాకున్నా నీటిలోకి దిగడం, ప్రవాహ నీటిలో ఈత కొట్టడం, చెరువులు, బావులు, కాలువల్లో ఈత పేరుతో ప్రయోగాలు చేయడం, చేపలు పట్టేందుకు పెట్టిన వైర్లకు తగిలి విద్యుత్ షాక్‌కు గురికావడం వంటి కారణాల వల్ల ప్రతి సంవత్సరం పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నారని, ఇలాంటివి జరగకుండా ఉండాలంటే జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని ఎస్సై విజ్ఞప్తి చేశారు. ఈ విధంగా ప్రాణాలు కాపాడుకుందాం. ఎవరైనా నీటిలో మునిగిన సమయాల్లో ఒడ్డున ఉన్న వారు గమనిస్తే వెంటనే వారిని ఒడ్డుకు చేర్చి శ్వాస ప్రక్రియను గమనించాలి. బాధితుడు శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటే నోటిలోంచి గాలిని పంపించే ఏర్పాట్లు చేయాలి. చాతిపై రెండు చేతులతో ఒత్తిడి చేస్తూ శ్వాసక్రియ సరిగ్గా జరిగేలా చూడాలి. నీళ్లు మింగితే వెల్లకిలా పడుకోబెట్టి పొట్టను నెమ్మదిగా ఒత్తిపడుతూ నీటిని నోటి ద్వారా బయటకు వెళ్లేలా చేయాలి. నీళ్లు కక్కించిన తర్వాత బాధితుడిని కుడివైపు తిప్పి పడుకోబెట్టాలి. శ్వాస తీసుకునే విధానాన్ని పరిశీలించాలి. శ్వాసతీసుకోవడంలో ఇబ్బందులు పడితే, స్పృహలో లేకున్నా వెంటనే సమీపంలోని దవాఖానకు తీసుకెళ్లి చికిత్స అందేలా చూడాలి. అని ఆమె ఎస్సై సూచించారు.

# ప్రమాదకరంగా హట్యాతండా మూలమలుపు..

### - సర్వీస్ రహదారి వెడల్పు పెంచాలని తండావాసుల విజ్ఞప్తి

**కూసుమంచి, ఏప్రిల్4 (ప్రభాతవార్త) :**

ఖమ్మం, సూర్యాపేట జాతీయ రహదారి మీదుగా కూసుమంచి మండలంలోని హట్యాతండా గ్రామానికి వెళ్ళే రహదారి మూలమలుపు ప్రమాదకరంగా మారింది. ఈ రహదారి గుండా ప్రయాణం కొనసాగించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళ్ళాల్సిందే. జాతీయ రహదారి నుండి హట్యాతండాకి వెళ్ళే సర్వీస్ రహదారి విస్తీర్ణం పరంగా ఇరుకుగా ఉండడంతో ప్రయాణం కొనసాగించడం ఇబ్బందికరం అవుతుంది. మూల మలుపు వద్ద వాహనాలు మళ్లింపు కత్తిమీద సాములా మారడంతో వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. హట్యాతండా వాసులందరూ వ్యవసాయంపై ఆధారపడి జీవనం కొనసాగించే కుటుంబాలు కావడంతో వాహనాల రాకపోకలకు తరచుగా ఆటంకం కలుగుతుంది. రహదారి విస్తీర్ణం చిన్నగా ఉండడంతో ట్రాక్టర్లు, వరి కోత యంత్రాలు, స్కూలు బస్ లు, పెద్ద కార్ లు ఈ రహదారి గుండా మూలమలుపు నుండి వెళ్ళాలన్నా, రావాలన్నా చాలా ఇబ్బందులు కలుగుతున్నాయి. ఏ సమయంలో ఏం ప్రమాదం జరుగుతుందేమోనని గ్రామస్తులు, ప్రయాణికులు ఆందోళనకి గురవుతున్నారు. ఇటీవల జాతీయ రహదారి నుండి హట్యాతండా వెళ్తున్న ట్రాక్టర్ మూల మలుపు మళ్లించే సమయంలో బోల్తా కొట్టగా డ్రైవర్ ప్రాణాలతో సురక్షితంగా బయట పడిన విషయం



తెలిసిందే. జాతీయ రహదారి నిర్మాణ సమయంలో సంబంధిత అధికారుల ముందు చూపు లేకపోవడంతోనే సమస్యలు ఎదురవుతున్నాయని తండా వాసులు ఆరోపిస్తున్నారు. జాతీయ రహదారికి ఆనుకుని హట్యాతండాకి వెళ్ళే సర్వీస్ రహదారి వెడల్పును పెంచి, పొలాలకి హద్దుగా ఉన్న గోడ ఎత్తును పెంచితే ప్రమాదాలు జరగకుండా ఉంటుందని గ్రామస్తులు చెబుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్ విస్తీర్ణాన్ని మరికొంత పెంచి ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరుతున్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మ జిల్లా మంత్రులు చొరవ చూపాలని వేడుకుంటున్నారు.

# మత్స్యకారులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం

### - రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### - కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గిరిజన మత్స్యకారులకు వలలు పంపిణీ

**కూసుమంచి, ఏప్రిల్4 (ప్రభాతవార్త) :**



మత్స్యకారులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి కూసుమంచిలోని తనక్యాంపు కార్యాలయంలో గిరిజన మత్స్యకారులకు వలలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మత్స్యకారులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.



భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి, న్యూ ఢిల్లీ ఆర్థిక సహాయంతో, ఖమ్మం జిల్లా మత్స్యకార గిరిజనుల అభివృద్ధి కొరకు పాలేరు మత్స్య పరిశోధన స్థానంలో 3 రోజుల శిక్షణ తో పాటు, వారి ఆర్థిక అభివృద్ధి, చేపల పట్టుబడి కోసం వలలు తదితర సామాగ్రి కలిపి ఒక్కొక్కరికి రూ.8 వేల 500 రూపాయల విలువ చేసే సామాగ్రి చొప్పున 50 మంది గిరిజన మత్స్యకారులకు మంత్రి అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అన్ని రకాలుగా అండదండలుగా ఉంటుందని అన్నారు. దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలు అందజేశారు. దివ్యాంగ సోదరులకు గతంలోనే మూడు చక్రాల వాహనాలు పంపిణీ చేశామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని రాష్ట్రంలోని దివ్యాంగులందరికీ వాహనాలు భవిష్యత్తులో అందిస్తుందని అన్నారు. అనంతరం కూసుమంచిలో 35 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న విద్యుత్ శాఖ రెవెన్యూ కార్యాలయ భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సీఈ రాజు చౌహాన్, ఆపరేషన్ సర్కిల్ ఎస్ఇ ఈ. శ్రీనివాసచారి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, విద్యుత్ శాఖ డీఈలు సీహెచ్. నాగేశ్వరరావు, హీరాలాల్,తదితరులు పాల్గొన్నారు.

# గ్లోబల్ స్కూల్లో ధూం.. ధాం..

### - ఆటపాటలతో దుమ్ము రేపిన చిన్నారులు..

### - అద్భుతంగా స్కూల్ డే కార్యక్రమం..

**కూసుమంచి, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త) :**



చూడటానికి చిన్నారులే..కానీ డ్యాన్స్ లో దుమ్ము రేపారు.. పెద్దలను సైతం ఆకట్టుకున్నారు.. వారి చూడముచ్చటైన డ్యాన్స్ లతో తల్లిదండ్రులు మురిసిపోయారు.. అద్భుతమైన ప్రదర్శనతో చూసేవారు మంత్రముగ్ధులైయ్యారు.. వావ్ సూపర్ అంటూ తల్లిదండ్రులు కేరింతలు.. చప్పట్ల మారుమోతలతో గ్లోబల్ స్కూల్ ఆవరణం దద్దరిల్లింది.. ఇదంతా సిటిలో జరిగిన ప్రోగ్రామ్ కాదు.. పల్లెటూరు లో జరిగిన స్కూల్ డే కార్యక్రమం.. కూసుమంచి మండలం కేంద్రంలోని గ్లోబల్‌రెయిన్ బో స్కూల్ లో శుక్రవారం స్కూల్ డే కార్యక్రమం కరస్పాండెంట్ మహ్మద్ ఇర్షాద్ ఆధ్వర్యంలో స్కూల్ డే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు



కార్పోరేట్ స్థాయి విద్యను అందించాలనే సంకల్పంతో డిజిటల్ తరగతుల ప్రారంభించగా మంచి ఫలితాలు వస్తున్నాయనిస్తున్నారు. అలాగే విద్యార్థి భవిష్యత్తుకు చక్కటి కేతు చేతి రాత ఎంతో అవసరమని కరస్పాండెంట్ ఇర్షాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు కూరపాటి ప్రదీప్, ట్రస్మ జిల్లా అధ్యక్షుడు కాంతారావు, స్టేట్ జనరల్ సెక్రటరీ కె శశిధర్ రెడ్డి, జిల్లా ట్రెజరీ వై నాచరయ్య, డివిజన్ ప్రెసిడెంట్ శివకృష్ణ, జిల్లా వైస్ ప్రెసిడెంట్ అశోక్ రెడ్డి, స్టేట్ మెంబర్ రామచంద్రయ్య, పాలేరు డివిజన్ సెక్రెటరీ బి శ్రీనివాస్, శ్రీకాంత్, సూరిబాబు, వి6 జిల్లా బ్యూరో ఇన్చార్జ్ ఖదీర్, దిశా బ్యూరో ఇంచార్జ్ సాగర్, నవతెలంగాణ బ్యూరో ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి, జెవిఆర్ కాలేజ్ ప్రెసిడెంట్ రమేష్, కూసుమంచి మండల రిపోర్టర్లు పెండ్ర, అంజయ్య, గరిడె నాగేశ్వరరావు, గ్లోబల్ స్కూల్ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.




# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

### -నాచేపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ వెల్లడి

**నేలకొండపల్లి, ఏప్రిల్ 4 ప్రభాతవార్తః**



రైతాంగం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాచేపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ వెల్లడించారు. శుక్రవారం నాచేపల్లి గ్రామం నందు పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నాచేపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ మాట్లాడుతూ ధాన్యం మొదటి గ్రేడ్ రకంకు ధర రూ.2320లు, రెండవ గ్రేడ్ రకంకు ధర రూ.2300లు చెల్లిస్తున్నట్లు ఆయన చెప్పారు. ధాన్యం తేమశాతం లేకుండా ఆరబెట్టుకుని రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని ఆయన చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఇవో శశిరేఖ, నాచేపల్లి పిఏసిఎస్ వైస్‌చైర్మన్ రేగళ్ల రవి, సభ్యులు నల్లాని మల్లికార్జున్‌రావు, మందడి భుజంగరావు, మందడి వెంకటరామారావు, పొన్నం శివరాజు, సిరికొండ బ్రహ్మయ్య, కంటు జగన్నాధం, కళావతి, సొసైటీ ఇన్‌చార్జ్ సిఇవో వీరబాబు, సొసైటీ సిబ్బంది అశోక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రి ఫోటో లేకుండా రేషన్ పంపిణీ

### - రేషన్ డీలర్లపై చర్యలు తీసుకోవాలి

### - బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి

**కూసుమంచి, ఏప్రిల్ 4 (ప్రభాతవార్త) :**

కూసుమంచి మండలం కేంద్రంలో ఉన్న రేషన్ దుకాణాలలో రేషన్ డీలర్లు ప్రధానమంత్రి మోడీ ఫోటోకూడా పెట్టకుండా రేషన్ పంపిణీ చేస్తున్నారని, ఇది అత్యంత దారుణమని బీజేపీ జిల్లా నాయకులు, మండలనాయకులు ఆరోపించారు. శుక్రవారం వారు జిల్లా నాయకుడు గుండా ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పలు రేషన్ దుకాణాలను సందర్శించి, కేంద్రం పంపిణీ చేస్తున్న బియ్యం పథకాన్ని రేషన్ డీలర్లు కావాలనే రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసినట్లు చూపుతున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. రేషన్ డీలర్లు బియ్యం పంపిణీ చేసిన లబ్ధిదారులకు ఇచ్చే బిల్లు కాగితంలో కేంద్రం వాటా, రాష్ట్రం వాటా స్పష్టంగా ఉంటుందని ప్రజలకు తెలియజేయాలని కోరారు. బియ్యం పంపిణీ మొత్తం రాష్ట్రం ఇస్తుందని ప్రజలను మభ్యపెట్టేందుకు డీలర్లే పాత్ర దారులుగా మారారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా అధికారులు బియ్యంపంపిణీలో కేంద్రం వాటా ఎంత..? రాష్ట్రవాటా ఎంతో తెలియజేయాలని కోరారు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా మోడీ నేతృత్వంలో ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన పథకం అమలులో కొంతమంది రేషన్ దుకాణదారులు మోడీ ఫోటో లేకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లా వ్యవహరిస్తున్నారు. అట్టి రేషన్ డీలర్ల పైన తక్షణ చర్యలు తీసుకోవాలని, అట్టి రేషన్ డీలర్ల లైసెన్సులు రద్దు చేయాలని త్వరలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో కలెక్టరుని కలసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గద్దం వెంకటేశ్వర్లు, మంద చంద్రశేఖర్ గౌడ్, పిట్టల వేణు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం భద్రాద్రి పర్యటనను విజయవంతం చేయాలి

-నాలుగు హెలిపాడ్‌లు సిద్ధం - కళ్యాణానికి వచ్చే భక్తులకు ఎటువంటి లోటుపాట్లు కలుగవద్దు

- అందుబాటులో తలంబ్రాలు,ప్రసాదం కౌంటర్లు ఉంచాలి-పకడ్బందీగా త్రాగునీరు, పారిశుద్ధ్యం, అత్యవసర చికిత్స కేంద్రాల సేవలు

-విద్యుత్ అంతరాయం లేకుండా 500 కెపాసిటీ గల కెవి టు జనరేటర్ అందుబాటులో ఉంచుకోవాలి

-కళ్యాణం, పట్టాభిషేకోత్సవం రోజులలో భద్రాచలం, సారపాక,ఎటపాకలలో మద్యం, మాంసం దుకాణాల బంద్

-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





భద్రాచలం, ప్రభాతవార్త :

అయోధ్యలో వెలసిన రాముడు కంటే దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలంలో రాముడు నడయాడిన ప్రాంతం భారతదేశానికి తలమానికమని అటువంటి రాముడి కళ్యాణానికి దేశ విదేశాల నుంచి భక్తులు అధికంగా వచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు ఆదేశించారు. శుక్రవారం భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం, పట్టాభిషేకం మహోత్సవాల నిర్వహణపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... రాముల వారి కళ్యాణానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు అందజేయడానికి వస్తున్నందున జిల్లా యంత్రాంగం సమన్వయంతో వారికి అప్పగించిన బాధ్యతలే కాకుండా తోటి అధికారుల బాధ్యతలు కూడా తీసుకొని వివిఐపీలకు, వీఐపీలకు,రామ భక్తులకు గాని, ప్రజలకు గాని ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మర్యాదపూర్వకంగా ప్రవర్తించి అందరూ తనివి తీర కళ్యాణం తిలకించే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. స్వామి వారి కళ్యాణం వైభవపేతంగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, భక్తుల రాకను దృష్టిలో పెట్టుకొని అందుకు తగ్గట్లు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఈనెల 06 వ తేదీన స్వామివారి కళ్యాణం ఉదయం 10:30 నుండి 12 గంటల 30 నిమిషాల వరకు జరుగుతుందని అలాగే ఏడవ తేదీన జరిగే మహా పట్టాభిషేకం ఉదయం 10:30 గంటల నుండి 12:30 గంటల వరకు జరుగుతుందని అన్నారు. భక్తుల సౌకర్యార్థం స్వామి వారి కళ్యాణం టికెట్లు దేవస్థానం సి ఆర్ ఓ కార్యాలయం, భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో అందుబాటులో ఉంచామని, అలాగే ఆన్లైన్లో కొనుగోలు చేసుకోవడానికి ప్రత్యేకమైన యాప్ ద్వారా అవకాశం కల్పించడం జరిగిందని అన్నారు. స్వామివారి తలంబ్రాలు, ప్రసాదాలు పంపిణీకి ప్రత్యేక కౌంటర్లు, అత్యవసర చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన అన్నారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 50 బెడ్లు, ప్రత్యేక వార్డు మరియు పర్ణశాలతో కలుపుకొని 13 మెడికల్ క్యాంపులు, మెడికల్ ఆఫీసర్లు సిబ్బంది సరిపడా మందులు అందుబాటులో ఉంచుకున్నామని అన్నారు. కళ్యాణం తిలకించడానికి మండపాన్ని 26 సెక్టార్లుగా ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి సెక్టార్‌కు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని, భక్తులకు మంచినీరు, మజ్జిగ పాకెట్లు, విఐపి సెక్టర్ మొదలుకొని భక్తులకు మంచినీళ్ల టాప్స్ ఏర్పాటు చేశామని మరియు పార్కింగ్ ప్రదేశాలతో పాటు ఏడు చోట్ల మరియు భద్రాచలం పట్టణంలో డ్రమ్ములు ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ ద్వారా మంచినీటి సౌకర్యం కల్పిస్తున్నామని, అన్ని శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో శానిటేషన్ పరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నామని, కరకట్ట ప్రదేశం నుండి కళ్యాణం జరుగు స్టేడియం, భద్రాచలం పట్టణం, దేవాలయం పరిసరాలలో ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా 35 చోట్ల 350 మంది గ్రామపంచాయతీ లేబర్‌ను అందుబాటులో ఉంచామని అన్నారు. స్వామివారి తలంబ్రాలు పంపిణీకి 80 కౌంటర్లు, లడ్డూలు సరఫరాకు 19 కౌంటర్లు, ప్రతిరోజు లక్షన్నర లడ్లు, భక్తులకు అందించేలా చర్యలు తీసుకున్నామని, ఈ సంవత్సరం భక్తులకు తలంబ్రాలు కొరత కాకుండా 200 క్వింటాళ్లు తయారుచేసి సిద్ధంగా ఉంచామని అన్నారు. కళ్యాణానికి తెలంగాణ సీఎం వస్తున్నందున బిపిఎల్‌లో మూడు చోట్ల హెలిపాడ్లతో పాటు అదనంగా టొబాకో బోర్డులో కూడా హెలిప్యాడ్ సిద్ధంగా ఉంచుకోవాలని, భారీ కేడింగ్ తో పాటు సారపాక నుండి కళ్యాణ మండపం వరకు రోడ్డుకి ఏమైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేయించుకోవాలని, గ్రామపంచాయతీ వారి సహకారంతో రోడ్డు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు. కళ్యాణము మరియు పట్టాభిషేకం అయిపోయే వరకు విద్యుత్ సమస్య రాకుండా చూసుకోవాలని, అవసరమైతే 500 కెపాసిటీ గల కెవి టు జనరేటర్ అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. భక్తులు గోదావరి లోకి వెళ్లకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేయాలని, రిస్క్ బోట్లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని, స్త్రీలు బట్టలు మార్చుకునే షెల్టర్లు ఏర్పాటు చేయాలని, పర్ణశాలలో కూడా భద్రాచలంలో చేసిన విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని ఇరిగేషన్ శాఖ వారికి ఆదేశించారు. టిఎస్ఆర్టిసి ద్వారా భక్తులకు ఉదయం నుంచే కళ్యాణమండపం వచ్చే విధంగా బస్సులు నడిపించాలని అన్నారు. కళ్యాణము, పట్టాభిషేకం అయిపోయే వరకు భద్రాచలంతో పాటు సారపాక,ఎటపాకలలో ఉన్న బార్ షాపులు అన్ని మూయించాలని, భద్రాచలం కు వచ్చే ప్రతి వాహనమును క్షుణ్ణంగా పరిశీలించాలని ఎక్సైజ్ శాఖ వారికి ఆదేశించారు. భద్రాచలంకు వచ్చే భక్తులు హోటల్లో కానీ రోడ్ల పైన గాని దొరికే తినుబండారాలు నాసిరకంగా ఉండకుండా చూడవలసిన బాధ్యత ఫుడ్ ఇన్ స్పెక్టర్ పై ఉన్నందున ప్రతిరోజు చెక్ చేస్తూ ఉండాలని అన్నారు. అగ్నిమాపక శాఖ ద్వారా ఫైర్ ఇంజన్లు కళ్యాణ మండపం మొదలుకొని ముఖ్యమైన కూడళ్లలో అందుబాటులో ఉంచి పట్టణం మొత్తం పహారా కాస్తూ ఉండాలని అన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సరైన సమాచారం తెలిసే విధంగా సమాచార కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అధికారులందరూ తమకు అప్పగించిన బాధ్యతలను కళ్యాణం తిలకించడానికి వచ్చే భక్తులు మన బంధువుల మాదిరిగా భావించి వారికి ఎటువంటి లోటుపాట్లు జరగకుండా శ్రద్ధ తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి సహకార సంస్థ చైర్మన్ పోదాం వీరయ్య, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి, రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో దామోదర్ రావు, ఈవో రమాదేవి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మే 31లోపు కరకట్ట పనులను పూర్తి చేయాలి

## -లేదంటే ఉపేక్షించేది లేదు

### -ఇరిగేషన్ ఎస్పీలపై మంత్రి తుమ్మల ఆగ్రహం





భద్రాచలం, ప్రభాతవార్త :

గోదావరి వరదల నుండి భద్రాచలం పట్టణంలోని ప్రజలు మరియు గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలను మరియు రవాణా మార్గానికి ఇబ్బందులు లేకుండా కొత్తగా చేపడుతున్న కరకట్ట పనుల నిర్మాణములో అలసత్వం వహిస్తున్నందుకు ఇరిగేషన్ శాఖ ఎస్సీలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిర్మాణం పనులు వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. శుక్రవారం సుభాష్ నగర్ కూనవరం రోడ్డులోని కొత్తగా నిర్మాణం చేపడుతున్న స్లూయిస్ పనులను పరిశీలించారు. సంవత్సర కాలం నుండి పనులు సరిగా జరగడం లేదని జరగకపోవడానికి కారణం తెలపాలని ఎస్సీలపై ఆయన మండిపడుతూ... మే 31 నాటికి కంప్లీట్ కావాలని, ఈసారి గోదావరి వరదలు వచ్చినప్పుడు ముంపు ప్రాంతాల ప్రజలు కానీ పట్టణం ప్రజలు కానీ ఎవరు ఇబ్బందులు పడకూడదని అందుకు ఇరిగేషన్ శాఖ అధికారులు నేషనల్ హైవే అధికారులు సమన్వయంతో పనులు పూర్తి చేయాలన్నారు. పాత కరకట్ట స్లూయిస్ పాయింట్ నుండి ఇప్పుడు నిర్మాణం జరిగే కరకట్టవరకు ఎత్తు పెంచాలని అలాగే పర్మనెంట్‌గా మోటార్లు బిగించాలని ఆటోమేటిక్ సెటర్లు ఏర్పాటు చేయాలన్నారు. కరకట్ట నిర్మాణం పనులకు ఏమైనా అడ్డంకులు ఉంటే శ్రీరామనవమి కాగానే జిల్లా కలెక్టర్‌ను సంప్రదించి సమస్య పరిష్కరించుకొని వెంటనే పనులు ప్రారంభించాలని, నిర్లక్ష్యం వహించే ఎస్సీలు డీఈలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోదెం వీరయ్య, శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్, ఇరిగేషన్ మరియు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో యూనివర్సిటీ కాలేజీ ఆఫ్

### ఇంజనీరింగ్ విద్యాలయం ఏర్పాటుకు సీఎం గ్రీన్‌సిగ్నల్- తుమ్మల

భద్రాచలం, ప్రభాతవార్త :


అన్ని రకాల ఖనిజ నిక్షేపాలు ఉన్న జిల్లా ఉమ్మడి ఖమ్మం జిల్లా అని ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అనేక ఖనిజనిక్షేపాలు ఉన్నందున చదువుకున్న యువతీ యువకులకు ఖనిజాలను వెలికి తీసే విధంగా అవగాహన కల్పించడానికి యూనివర్సిటీ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ విద్యాలయం కొత్తగూడెంలో ఏర్పాటు చేయడానికి ముఖ్యమంత్రి సమ్మతించారని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఇక్కడ మీడియా సమావేశంలో మాట్లాడుతూ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విశ్వవిద్యాలయం వలన అనేక ఖనిజా నిక్షేపాలు ఉన్న కొత్తగూడెంలోని యువతి యువకులు ఈ విశ్వవిద్యాలయం ద్వారా అవగాహన పెంచుకొని తెలంగాణకి మంచి పేరు తేవాలన్నారు.

భద్రాచలం దేవస్థానం భక్తులు అధిక సంఖ్యలో రావడానికి తక్కువ ఖర్చుతో పర్యాటకంగా అభివృద్ధి చెందడానికి కొత్తగూడెంలో విమానాశ్రయం కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి కేంద్రమంత్రికి నివేదించామని త్వరలో అనుమతులు వస్తాయని, భద్రాచలంలో ఎక్కువ శాతం ఆదివాసి గిరిజనులు నివసిస్తూ ఉంటారని ఈ ప్రాంతానికి రైలు మార్గం కొరకు పాండురంగపురం నుండి మల్కనగిరి రైల్వే లైన్ కలుపుతూ 16 కిలోమీటర్లు సర్వే పూర్తి అయిందని, సార పాక వరకు రైలు మార్గం పూర్తయితే భద్రాచం వచ్చే భక్తులకు సమయం కలిసి వస్తుందని, నేషనల్ హైవే అమరావతి నుండి జగదల్పూర్ వరకు అలాగే భద్రాచలం నుండి ఏటూరు నాగారం డబుల్ నైన్ రోడ్డు నిర్మాణం కొరకు సర్వే చేసి త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. బిపిఎల్, హెవీ వాటర్ ప్లాంట్, జెన్కో,కె టి పి ఎస్ సంస్థలు ఉన్న జిల్లాలో నౌకాయానం ద్వారా ట్రాన్స్పోర్ట్ ద్వారా సరుకులు రవాణా చేయడానికి నిర్మాణం చేపడుతున్న సమ్మక్క సారక్క బ్యారేజీ కాలేశ్వరం బ్యారేజీ పూర్తిస్థాయిలో నిర్మాణం జరిగితే రాజమహేంద్రవరం నౌకల ద్వారా ప్రయాణం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని, భద్రాచలం దేవస్థానమును మరింత అభివృద్ధి దిశగా తీసుకు వెళ్లడానికి మాడవీధుల అడ్డంకి లేకుండా జిల్లా అధికారులు కృషి చేయడం వలన 34 కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందని ఇంకా అవసరమైతే నిధులు అందజేయడానికి సీఎం ఒప్పుకున్నారని, ఆగమ శాస్త్ర పండితుల చర్చించి టెంపుల్ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. పంట పొలాలకు నీటి సమస్య రాకుండా సకాలంలో అందించడానికి సీతారామ ప్రాజెక్టు, సీతమ్మ ప్రాజెక్ట్, తుమ్మలచెరువు, మారేడుబాక వరకు కాలువల నిర్మాణం చేపట్టి దాదాపు 70 వేల ఎకరాలకు నీరు అందించడానికి ప్రయత్నాలు చేస్తున్నామని, త్వరలో ప్రజల పల్లి ఎత్తిపోతల పథకం కూడా పూర్తి చేస్తామని అన్నారు.

# భళా ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

## -సమయస్ఫూర్తితో వ్యక్తి ప్రాణాలను కాపాడిన తెల్లం







భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు తన సమయ స్ఫూర్తితో పలువురు రాజకీయ నాయకులు, ప్రజలచే భళా అనిపించుకున్నారు. వివరాలలోకి వెళితే ... భద్రాచలం శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటన సందర్భంగా అనేక మంది కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు భద్రాద్రికి చేరుకుని పర్యటనలో పాల్గొన్నారు. ఈ తరుణంలో ఒక కార్యకర్త అసౌకర్యానికి గురై ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలగా గమనించిన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు వెంటనే స్పందించి సీపీఆర్ చేసి వ్యక్తి ప్రాణాలను కాపాడారు. అనంతరం సదరు వ్యక్తికు పలు ఆరోగ్య సూచనలు చేశారు. ఈ ఘటన చిత్రీకరించి ఒక వ్యక్తి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. దీంతో ఈ సమాచారం దావాళంలా వ్యాపించడంతో భళా వెంకట్రావు అంటూ కొనియాడుతున్నారు. విషయాన్ని తెలుసుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సైతం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావును అభినందించారు.